Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue): 145 పేజీలు (Pages): 8 వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

శుక్రవారం, 9 - 1 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com RNI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం: 2015

## ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు

### - ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ 9 మృతి చెందిన ఉద్యోగి కుటుంబానికి రూ.కోటి చెక్కు అందజేత




**అమరావతి, (రాజధాని వార్తలు):** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. సచివాలయంలో ఆర్థిక శాఖలో ఏఎస్వోగా పనిచేస్తూ, గత ఏడాది మేలో రోడ్డు ప్రమాదంలో మరణించిన కుసుమ కరుణకుమారి కుటుంబీకులకు వ్యక్తిగత ప్రమాద బీమా పథకం కింద రూ. కోటి చెక్కును మంత్రి కేశవ్ అందజేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ఎస్బీఐ అధికారులతో జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఉద్యోగి మృతి చెందితే, వారి కుటుం బాలకు ప్రభుత్వం తరపున అన్నిరకాల ప్రయోజనాలు అందిస్తున్నప్పటికీ, ఇతర రూపంలో ఎలా లబ్ధి చేకూర్చవచ్చని ప్రభుత్వం పరిశీలించిందన్నారు. ఇందులో భాగంగా ఉద్యో గుల శాలరీ ప్యాకేజీపై గత ఏడాది మార్చిలో ఎస్బీఐతో ఒప్పందం చేసుకున్నామని చెప్పారు. దీంతో ఉద్యోగి ఎటువంటి ప్రీమియం చెల్లింద కుండానే బీమా వర్తిస్తుందన్నారు. యాక్సిస్, యూబీఐ, ఇండియన్ బ్యాంకులతో కూడా ఒప్పందం చేసుకుంటున్నట్లు పేర్కొన్నారు. వివిధ కార్పొరేషన్లలో పనిచేసే ఉద్యోగులకు దీనిని దశల వారీగా అమలు చేయాలని బావిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు.

## పొదుపు సంఘాలకు నేరుగా రుణ సదుపాయం

### - ఏపి మహిళలు అద్భుతంగా పనిచేస్తున్నారు
### - సరస్ మేళాలో సిఎం చంద్రబాబు




**గుంటూరు, (రాజధాని వార్తలు):** ఆన్‌లైన్‌లోనే పొదుపు సంఘాలు రుణాలు తీసుకునే సదుపాయం కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మహిళా సంఘాలను సమర్ధవంతంగా తీర్చిద్దడమే నా లక్ష్యం అన్నారు. గుంటూరు నగర శివారులో ఏర్పాటు చేసిన సరస్ మేళాలో సీఎం మాట్లాడారు. పొదుపు సంఘాలు రూ.26వేల కోట్ల నిధిని ఏర్పాటు చేశాయి. 1.13 కోట్ల మంది సభ్యులు ఉన్నారు. రూ.5,200 కోట్ల కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తున్నారు. పొదుపు సంఘాలను మనస్ఫూర్తిగా అభినంది స్తున్నాం. నా మాట విన్న కుటుంబాలు ఇప్పుడు బాగుపడ్డాయి. ఎక్కువ తలసరి ఆదాయం పొందేది మన తెలుగువారి కుటుంబాలే. దేశంలోని బెస్ట్ ప్రాక్టీసెస్‌ను ఇక్కడికి తీసుకురావాలి. మహిళల శక్తి నాకు తెలుసు. మన రాష్ట్రంలోని మహిళలు.. ఉత్తర భారతదేశంలోని మహిళలకు శిక్షణ ఇచ్చారు. మహిళా సంఘాలను సమర్ధవంతంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం. మహిళలు ఫ్రీగా బస్సులో తిరిగే అవకాశం కూటమి ప్రభుత్వం కల్పించింది' అని సీఎం వివరించారు. అంతకు ముందు సరస్ మేళాలో పొదుపు సంఘాలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సీఎం వీక్షించారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.

## రాజధానిపై జగన్ వ్యాఖ్యలకు మంత్రి నారాయణ కౌంటర్

**అమరావతి, (రాజధాని వార్తలు):**

మంత్రి నారాయణ కామెంట్స్... గత ప్రభుత్వం రాజధాని విషయంలో 3 ముక్కలాట ఆడింది. అసెంబ్లీ సాక్షిగా అమరావతి రాజధాని అని జగన్ ఒప్పుకున్నారు. అధికారంలోకి వచ్చాక జగన్ మాట మార్చారు. జగన్ హయాంలో కాంట్రాక్టర్లకూ డబ్బులు ఇవ్వలేదు. మేం రాగానే రాజధాని పున:నిర్మాణం చేపట్టాం. రాజధాని అమరావతిని నదిలో కట్టడం లేదు. రాజధాని అమరావతిపై జగన్ విష ప్రచారం చేస్తున్నారు. రాజధానిపై జగన్ మిడి మిడి జ్ఞానంతో మాట్లాడుతున్నారు. నదీ గర్భంలో భవనాలు ఎక్కడ కడుతున్నాము? రివర్ బేసిన్ అంటే ఏమిటో జగన్ తెలుసుకోవాలి. ఎవరు అడ్డుపడినా అమరావతి నిర్మాణం ఆగదు. తప్పుడు ప్రచారం చేస్తేనే వైసీపీకి 11 సీట్లు వచ్చాయి. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ఆ 11 స్థానాలు కూడా రావు. ప్రజల




ఆమోదంతోనే ల్యాండ్ పూలింగ్ చేస్తున్నాం. అమరావతికి చట్టబద్ధత కల్పించేందుకు ప్రయత్నిస్తున్నాం. జగన్ ఎన్ని కుట్రలు చేసినా అమరావతి ఆగదు.

## రాజధాని అమరావతిలో పర్యటించి పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన నాబార్డ్ బృందం

**(రాజధాని వార్తలు):** జాతీయ వ్యవసాయ & గ్రామీణ అభివృద్ధి బ్యాంకు నాబార్డ్ డిజిఎం అబువురాజన్ గురువారం ప్రజా రాజధాని అమరావతిలో పర్యటించారు. రాజధాని అమరావతి అభివృద్ధికై నాబార్డ్ సంస్థ గతంలో రూ.7,387.70 ఆర్థిక సహకారం ప్రకటించిన విషయం విదితమే. ఆ నిధులలో కొంత మేర రాష్ట్ర ప్రభుత్వానికి విడుదల కాగా APCRDA, ADCL ఆధ్వర్యంలో ఆ నిధులతో అమరావతిలో ప్రస్తుతం 9 ప్రాజెక్టులను చేపట్టడం జరిగింది. గురువారం ఆయా ప్రాజెక్టు సైట్‌లలో నిర్మాణ పనుల పురోగతిని అబువురాజన్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. డిజిఎంకి ఆయా ప్రాజెక్టుల వద్ద ఏడిసిఎల్ ఎస్ఈ



నరసింహ, అకౌంట్స్ విభాగం కంపెనీ సెక్రటరీ కె.రాజేష్ బాబు రహదారులు, మౌలిక వసతుల అభివృద్ధి పనులు జరుగుతున్న తీరును వివరించారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన క్యాబినెట్ సమావేశంలో పలు అంశాలపై తీసుకున్న నిర్ణయాలు

**అమరావతి, (రాజధాని వార్తలు):** తే.08-01-2026 దీ గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన 1376వ (39వ) క్యాబినెట్ సమావేశంలో పలు అంశాలపై తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర సచివాలయం నాల్గవ భవనం ప్రచార విభాగంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్ధసారధి మీడియాకు వివరించారు. పరిశ్రమలు & మౌలిక సదుపాయాలు 1. పరిశ్రమలు & మౌలిక సదుపాయాల శాఖ: ఆంధ్రప్రదేశ్ లాజిస్టిక్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌ను సమగ్ర లాజిస్టిక్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ హోల్డింగ్ కంపెనీగా ఏర్పాటు చేయడానికి ఆమోదం తెలిపింది. లాజిస్టిక్స్ మరియు పారిశ్రామిక మౌలిక సదుపాయాలు కోసం సంస్థాగత మూలధనాన్ని సమీకరించేందుకు తగిన పరిమాణంలో ఆంధ్రప్రదేశ్ లాజిస్టిక్స్ ఫండ్‌ను ప్రత్యామ్నాయ పెట్టుబడి నిధిగా ఏర్పాటు చేయడానికి ఆమోదం తెలిపింది. ఈ నిధికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రారంభ స్పాన్సర్‌గా మొత్తం మూలధనంలో 10-20% వాటా అందించనుంది. వృత్తిపరమైన నిర్వహణ మరియు పాలనా నిర్వహణ కోసం ఆస్తి నిర్వహణ కంపెనీ మరియు ట్రస్టీ సంస్థను ఏర్పాటు చేయడం జరుగుతుంది. హోల్డింగ్ కంపెనీ ఆధారిత సంస్థాగత నిర్మాణాన్ని రూపొందించి, న్యాయ పరిశీలన తర్వాత కంపెనీను చట్టబద్ధంగా నమోదు చేయడానికి అనుమతి ఇచ్చింది. సంబంధిత శాఖలు సంస్థను స్థాపించడం, చట్టబద్ధ నిర్మాణం, దశలవారీ అమలు కోసం అవసరమైన చర్యలు తీసుకోవడానికి అధికారం కల్పించింది. న్యాయ, ఆర్థిక మరియు లావాదేవీ మద్దతు కోసం వృత్తిపరమైన సలహాదారులను నియమించడానికి అనుమతి ఇచ్చింది. 2. పరిశ్రమలు & మౌలిక సదుపాయాల శాఖ: జి.ఓ.ఎంఎస్. నం.5, పరిశ్రమలు & వాణిజ్యం (ఓడరేవులు) శాఖ, తేదీ 09.04.2025లో పేర్కొన్న కంపెనీ పేరును "M/s ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్" నుండి "M/s AMNS పోర్ట్స్ రాజయ్యపేట ప్రైవేట్ లిమిటెడ్" అనే స్పెషల్ పర్పస్ వెహికల్ (SPV)గా మార్చడానికి ఆమోదం తెలిపింది. అనకాపల్లి జిల్లా డీ.ఎల్.పురంలో 2.9 కిలోమీటర్ల వాటర్‌ఫ్రంట్ పొడవుతో క్యాప్టివ్ ఓడరేవును కొత్తగా ఏర్పాటు చేసిన SPVకి కేటాయించేందుకు సవరించిన ఉత్తర్వులు జారీ చేయడానికి అనుమతి ఇచ్చింది.పరిశ్రమలు & వాణిజ్యం

3. పరిశ్రమలు & వాణిజ్య శాఖ: ఆంధ్రప్రదేశ్ MSME అభివృద్ధి




కార్పొరేషన్ ప్రతిపాదించిన 'AP క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్' పథకానికి ఆమోదం తెలిపింది. రూ. 200 కోట్ల మొత్తం బడ్జెట్ కేటాయింపుతో ఈ పథకం రాష్ట్రంలో వచ్చే ఐదు సంవత్సరాల్లో కనీసం 45 MSME కామన్ ఫెసిలిటీ సెంటర్లను, ప్రాధాన్యంగా ఓూఓఇ పార్కుల్లో ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇది సుమారు 7,500 మందికి ప్రత్యక్ష ఉపాధిని అందిస్తుంది. కొత్తగా ప్రారంభించిన 175 MSME పార్కుల్లో ఈ క్లస్టర్లకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. ఆధునిక యంత్రాలు, ప్రాసెసింగ్ సదుపాయాలు, పరీక్షా కేంద్రాలు, డిజైన్ మరియు శిక్షణ సౌకర్యాలు వంటి వాటిని ఉమ్మడిగా వినియోగించుకునే అవకాశం కల్పించడం ద్వారా చిన్న పరిశ్రమల ఖర్చులు తగ్గి, ఉత్పత్తి నాణ్యత మరియు పోటీ సామర్థ్యం పెరుగుతాయి. ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాలు, వెనుకబడిన జిల్లాలు, మహిళలు, ఎస్సీ, ఎస్టీ వర్గాల వారు నడిపే పరిశ్రమలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. రాష్ట్రంలో ఎక్కువ శాతం MSMEలు సూక్ష్మ పరిశ్రమలే కావడంతో, వారికి అందుబాటులో ఉండేలా ఎక్కువ సబ్సిడీతో, సులభమైన విధానంలో ఈ పథకాన్ని అమలు చేయనున్నారు. 'వన్ ఫ్యామిలీ వన్ ఆంటర్ప్రెన్యూర్' లక్ష్యాన్ని సాధించడంలో AP-CDP కీలక పాత్ర పోషిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. 4-11- : తేదీ 06.01.2026న జరిగిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో తీసుకున్న పలు నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. 4. పరిశ్రమలు & వాణిజ్య శాఖ: తిరుపతి జిల్లా రౌతుసురమలలో ప్రతిపాదిత స్పేస్ సిటీలో M/s ఇథీరియల్ ఎక్స్‌ప్లోరేషన్ గిల్డ్ ప్రైవేట్ లిమిటెడ్‌కు 149.29 ఎకరాల భూమిని ఎకరాకు రూ. 5 లక్షల రాయితీ ధరకు కేటాయించడానికి ఆమోదం తెలిపింది. ఈ కంపెనీ ప్రయోగ వాహన దశల చివరి నుండి చివరి వరకు అభివృద్ధి చేయడం, ఇంజిన్ తయారీ మరియు క్వాలిఫికేషన్, క్లస్టర్ కాన్ఫిగరేషన్ టెస్టింగ్, స్టేజ్ రీఫర్బిష్మెంట్ మరియు ఇన్వెంటరీ మ్యానేజ్మెంట్ , బూస్టర్ మరియు ఎగువ దశల ఫ్లైట్ సాఫ్ట్‌వేర్ ధ్రువీకరణ, ఫుల్ స్టేజ్ టెస్టింగ్ అండ్ క్వాలిఫికేషన్ వంటి కార్యక్రమాలు చేపట్టనుంది. 5. పరిశ్రమలు & వాణిజ్య శాఖ: చిత్తూరు జిల్లా రామకుప్పం మండలం మనేంద్రం గ్రామంలో పయనీర్ క్లీన్ యాంప్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు 55.47 ఎకరాల భూమిని కేటాయించడానికి అనుమతి ఇచ్చింది. ఈ కంపెనీ హంస-3 టూ-సీటర్ ట్రైనర్ ఎయిర్‌క్రాఫ్ట్‌తో తయారీ, ఇంటెగ్రేషన్, మరియు ఫ్లైట్ ట్రైనింగ్ స్కూల్‌ను ఏర్పాటు చేయనుంది. 6. పరిశ్రమలు & వాణిజ్య శాఖ: విజయనగరం జిల్లా రాంబద్రాపురం మండలం కొత్తాకి గ్రామంలో M/s రాధికా వెజిటబుల్ ఆయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు 64.67 ఎకరాల భూమిని కేటాయించడానికి అనుమతి ఇచ్చింది. ఈ కంపెనీ ఆయిల్ పామ్ ఫ్రెష్ ఫ్రూట్ బంచెస్ ప్రాసెసింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనుంది. 7. పరిశ్రమలు & వాణిజ్య శాఖ: M/s రిలయన్స్ కన్స్యూమర్ ప్రాడక్ట్స్ లిమిటెడ్ (ఖీఅఖఒ), ఓ/బ ఆూజిఊా (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మరియు ఓ/బ ఖాఖీ సర్కాన్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. ఈ కంపెనీలకు అదనపు భూమి కేటాయింపు మరియు మిగిలిన భూమి ధర చెల్లింపుకు గడువు పొడిగింపు (ఖూ) కల్పించడానికి అనుమతి ఇచ్చింది. 8. పరిశ్రమలు & వాణిజ్య శాఖ: M/s షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ పెట్టుబడి ప్రతిపాదనకు అనుమతి ఇచ్చింది. కడప జిల్లాలో ఎలక్ట్రికల్ స్టీల్ (కోల్డ్ రోల్డ్ గ్రెయిన్ ఓరియెంటెడ్), పేకేజ్ సబ్‌స్టేషన్లు, రింగ్ మెయిన్ యూనిట్లు, ప్యానెల్ బోర్డులు, విండ్ మాస్ట్ మరియు ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్ కాంపోనెంట్స్ & యాక్సెసరీస్ తయారీ కోసం గ్రీన్‌ఫీల్డ్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయడానికి భూమి కేటాయింపు మరియు '2024-2029' కింద ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించడానికి ఆమోదం తెలిపింది. 9. పరిశ్రమలు & వాణిజ్య శాఖ: M/s ది రామ్కో సిమెంట్స్ లిమిటెడ్ పెట్టుబడి ప్రతిపాదనకు అనుమతి ఇచ్చింది. నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం కల్వాతల గ్రామంలో క్లింకర్, సిమెంట్ & వేస్ట్ హీట్ రికవరీ పవర్ ప్లాంట్ విస్తరణకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించడానికి ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్ట్‌లో రూ. 1,500 కోట్ల పెట్టుబడి ఉంటుంది. 10. పరిశ్రమలు & వాణిజ్య శాఖ: M/s వెబ్‌సోల్ రినూవబుల్ ప్రైవేట్ లిమిటెడ్ పెట్టుబడి ప్రతిపాదనకు అనుమతి ఇచ్చింది. తిరుపతిలోని నైదుపేటలో 4 ఉచి సోలార్ సెల్స్ మరియు 4 ఉచి సోలార్ మాడ్యూల్ తయారీ సౌకర్యాన్ని ఏర్పాటు చేయడానికి (4.0) 2024-2029' కింద ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించడానికి ఆమోదం తెలిపింది. అదేవిధంగా, M/s టాటా పవర్ రినూవబుల్ ఎనర్జీ లిమిటెడ్ పెట్టుబడి ప్రతిపాదనకు అనుమతి ఇచ్చింది. నెల్లూరు జిల్లాలో గ్రీన్‌ఫీల్డ్ '10 ఉచి ఇన్‌గాట్ మరియు వేఫర్ తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడానికి ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించడానికి ఆమోదం తెలిపింది. 11. పరిశ్రమలు ఢ వాణిజ్య శాఖ: తిరుపతి జిల్లాలో M/s సంగం మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఏకీకృత పాల ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయడం కోసం ప్రోత్సాహకాలకు అనుమతి ఇచ్చింది. రూ. 200.82 కోట్ల మొత్తం పెట్టుబడి మరియు 245 మందికి ప్రత్యక్ష ఉపాధి కల్పన జరుగుతుంది. ంఖఎఎఅచే కేటాయించిన 25.74 ఎకరాల భూమిలో ఈ యూనిట్ ఏర్పాటు చేయబడుతుంది. అదేవిధంగా, M/s నవ ఫుడ్ సెంటర్ ప్రైవేట్ లిమిటెడ్‌కు ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 2015-20 కింద ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్క్ పథకంలో తుది ఆమోదం జారీ చేయడానికి మరియు సంబంధిత విధానాల ప్రకారం ఉన్న ప్రత్యేక ప్రోత్సాహకాల ప్యాకేజీని విస్తరించడానికి అనుమతి ఇచ్చింది. 12. పరిశ్రమలు & వాణిజ్య (గనులు) శాఖ: నామినేషన్ ఆధారంగా నాన్-క్యాప్టివ్ వాణిజ్య కార్యకలాపాల కోసం మంజూరు చేసిన లీజుల విషయంలో, సంస్థ అంచనా వనరుల విలువలో ఐదు శాతం (5%) ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వం నిర్ణయించిన వాయిదాలలో చెల్లించడం తప్పనిసరి చేయడానికి ఆమోదం తెలిపింది. అదనంగా, లీజు మంజూరు చేసే ముందు సంస్థ మూడు (3) సంవత్సరాల సైనియరేజ్ రుసుమును ముందుగానే చెల్లించాలని నిర్ణయించింది. ఆమోదించిన మైనింగ్ ప్లాన్‌లో పేర్కొన్న పరిమాణాలు మరియు రికవరీ కారకాల ఆధారంగా సైనియరేజ్ రుసుము అంచనా వేయబడుతుంది. ఆంధ్రప్రదేశ్ మైనర్ మినరల్ కన్సెషన్ రూల్స్, 1966ను సవరించడానికి ఆమోదం తెలిపింది. రూల్ 11(1) కింద నామినేషన్ ఆధారంగా జారీ చేసిన లీజుల నియంత్రణ కోసం రూల్ 12(2)ను చొప్పించడానికి మరియు ఈ విషయంలో అవసరమైన ఉత్తర్వులు జారీ చేయడానికి అనుమతి ఇచ్చింది.రెవిన్యూ (ఎక్సైజ్):13. రెవిన్యూ (ఎక్సైజ్) శాఖ: బార్లపై విధించిన అదనపు రిటైల్ ఎక్సైజ్ పన్ను ఉపసంహరణ, రూ. 99

(మిగతా 2వ పేజీలో)

# అధికారులపై విచారణ తప్పదు – కాకాణి







**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు జిల్లా, వెంకటాచలం మండల కేంద్రం సర్పంచి మందల రాజేశ్వరిని అన్యాయంగా సర్పంచ్ పదవి నుంచి తొలగించడంతో హైకోర్టు ఉత్తర్వుల మేరకు తిరిగి పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సర్పంచ్ృకి మరియు వార్డు సభ్యులకు అభినందనలు తెలియజేసిన మాజీ మంత్రి వర్యులు మరియు జిల్లా పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి. వెంకటాచలం మేజర్ పంచాయతీ గ్రామ సర్పంచ్ మందల రాజేశ్వరమ్మను అన్యాయంగా, లేనిపోని అభాండాలు వేసి సర్పంచ్ పదవి నుండి తొలగించడం దుర్మార్గం. మాజీ జెడ్పిటిసి సభ్యులు మందల వెంకట శేషయ్యపై కక్ష సాధింపులకు పాల్పడుతూ ఆయన సతీమణి రాజేశ్వరమ్మను బీసీ మహిళ అని కూడా చూడకుండా ఆమె పట్ల అవమానకరంగా ప్రవర్తించారు. రాజేశ్వరమ్మ హైకోర్టును ఆశ్రయించడంతో గౌరవ హైకోర్టు కాల పరిమితి విధించి తిరిగి విచారణ చేపట్టాలని, కాల పరిమితి దాటితే సర్పంచ్ పదవి నుండి తొలగిస్తూ జారీచేసిన ఉత్తర్వులు రద్దవుతాయని ప్రకటించింది. హైకోర్టు విధించిన కాలపరిమితి పూర్తి కావడంతో గౌరవ హైకోర్టు ఆదేశాల మేరకు రాజేశ్వరమ్మ తిరిగి సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించింది. వెంకటాచలం గ్రామపంచాయతీ సర్పంచ్‌గా తిరిగి బాధ్యతలు స్వీకరించిన రాజేశ్వరమ్మతో పాటు, గ్రామపంచాయతీ పాలక మండలి సభ్యులందరికీ నా అభినందనలు తెలియజేస్తున్నాను. సోమిరెడ్డిలాంటి జులాయి గాడి మాటలు విని జిల్లా పంచాయతీ అధికారిగా ఉన్న శ్రీధర్ రెడ్డి తన పరిధి దాటి ప్రవర్తించి రాజేశ్వరమ్మ పై సస్పెన్షన్ విధించారు. రాజేశ్వరమ్మను, రాజేశ్వరమ్మతో పాటు అనేకమంది సర్పంచులను జిల్లా వ్యాప్తంగా చెక్ పవర్ తొలగించినందుకు, బాధ్యతల నుంచి తప్పించినందుకు శ్రీధర్ రెడ్డి జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారిగా నజరానా అందుకున్నాడు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సర్పంచుల చెక్ పవర్ తొలగించిన డిపిఓ శ్రీధర్ రెడ్డి వారు తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకోగానే వెంటనే వారికి చెక్ పవర్ పునరుద్ధరించారు. శ్రీధర్ రెడ్డిలాంటి అవకాశవాద అధికారి మాటలు వినకుండా జిల్లా కలెక్టర్ వాస్తవాలు ఆధారంగా తగు చర్యలు చేపట్టవలసిందిగా కోరుతున్నాము. సోమిరెడ్డిలాంటి పనికి మాలిన వాడి మాటలు విని ఉద్యోగస్తులు ఇబ్బందులు కొని తెచ్చుకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. సోమిరెడ్డి విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతూ తన అవినీతిని ప్రశ్నించే వారిపై కక్ష సాధింపులకు పాల్పడటం అలవాటైపోయింది. సోమిరెడ్డి స్టేజీల మీద నోరు తెరిస్తే ఆ నోటి కంపును సర్వేపల్లి ప్రజలు భరించలేకపోతున్నారు. సోమిరెడ్డి వేదికలపై మాట్లాడే మాటలు జనంలోకి వెళ్లి మాట్లాడితే జుట్టు పట్టుకొని ఈడ్చి ఈడ్చి కొట్టడం ఖాయం. సోమిరెడ్డి పోలీసుల సాయం లేకుండా గ్రామాలలో తిరిగితే ప్రజలు కుక్కను కొట్టినట్లు కొట్టడానికి సిద్ధంగా ఉన్నారు. యూరియా అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే సోమిరెడ్డి మాత్రం ఏమి పట్టించుకోకుండా అవినీతి సంపాదనలో మునిగి తేలుతున్నాడు. ఇరిగేషన్‌లో కూటమి పాలన ప్రారంభం నుండి 100 కోట్లకు పైగా అవినీతికి పాల్పడిన సోమిరెడ్డితో అంటకాగిన అధికారులు భారీమూల్యం చెల్లించుకోక తప్పదు. ఇరిగేషన్ కార్యాలయంలో మేనేజర్‌గా పనిచేస్తున్న గంగాధర్ రెడ్డిపై డైరెక్టర్ ఆఫ్ అకౌంట్స్ విచారణకు ఆదేశిస్తే విచారణకు హాజరు కానున్న కాంట్రాక్టర్లను సాక్ష్యం చెప్పరాదంటూ సోమిరెడ్డి ఫోన్లు చేసి బెదిరిస్తున్నాడు. గంగాధర్ రెడ్డిపై విచారణ చేపట్టే విచారణ అధికారి కేవలం ఫోన్ పేల ద్వారా మేము చూపెట్టిన ఆధారాలకు పరిమితం కాకుండా గంగాధర్ రెడ్డి, గంగాధర్ రెడ్డి కుమారుడు, సమీప బంధువులు, బినామీల బ్యాంక్ అకౌంట్స్ పరిశీలిస్తే కళ్ళు బైర్లు కమ్మే వాస్తవాలు బయటపడతాయి. గంగాధర్ రెడ్డి లాంటి అవినీతిపరులను పక్కన పెట్టుకొని సోమిరెడ్డి పర్సంటేజీలు దండుకుంటూ దిక్కుమాలిన బ్రతుకు బ్రతుకుతున్నాడు. సోమిరెడ్డి బ్రతుకే అవినీతిమయమని సర్వేపల్లి ప్రజలు విస్తృతంగా చర్చించుకుంటున్నారు. సోమిరెడ్డి బెదిరింపులకు, బ్లాక్ మెయిలింగ్‌లకు భయపడి వెనకడుగు వేయకుండా విచారణ అధికారి గంగాధర్ రెడ్డిపై మేము సమర్పించిన ఆధారాలతో పాటు బ్యాంకు లావాదేవీలను క్షణ్ణంగా పరిశీలించి ప్రభుత్వ సర్వీస్ రూల్స్ ప్రకారం చర్యలు చేపట్టవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం. సోమిరెడ్డిలాంటి నీతిమాలిన వాడి మాటలు విని భవిష్యత్తులో ఉద్యోగులు పడే ఇబ్బందులను ప్రజలే చూస్తారు. ఉద్యోగుల పట్ల ఇవేవీ మా బెదిరింపులు కావు కేవలం జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిక మాత్రమే. వింజమూరు మండల పరిషత్ ఉప ఎన్నికల్లో ప్రభుత్వం వ్యవహరించిన తీరు చూసి ప్రజలు ఛీకొడుతున్నారు.

మండల పరిషత్ అధ్యక్ష పదవి కోసం వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ సభ్యులను ఎంత దారుణంగా వేధించారో వీడియోలలో చూసాం. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ సభ్యులను కిడ్నాప్ చేయడమే కాకుండా తెలుగుదేశం పార్టీ నాయకులు వారిని బెదిరించి, లొంగతీసుకొని తమకు అనుకూలంగా స్టేట్మెంట్లు ఇప్పించుకుంటున్నారు. కూటమి పాలనపై ప్రజలు నమ్మకం కోల్పోవడంతో తమ ఉనికిని కాపాడుకోవడానికి శాసనసభ్యులు అడ్డదారి తొక్కుతున్నారు. జిల్లాలో తెలుగుదేశం పార్టీ ఆగడాలను ఎదుర్కోవడంతోపాటు న్యాయస్థానాలను ఆశ్రయించి అడ్డుకట్ట వేస్తాము. వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో జిల్లాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని మరింత బలమైన శక్తిగా తీర్చిదిద్దేందుకు శాయ శక్తుల కృషి చేస్తాము.



## సీఎం చంద్రబాబుకు స్వాగతం పలికిన ఎంపీ వేమిరెడ్డి

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా ఢిల్లీకి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి స్వాగతం పలికారు. పలువురు కేంద్ర మంత్రులను కలిసేందుకు సీఎం నారా చంద్రబాబు నాయుడు బుధవారం ఢిల్లీలోని ఇందిరా గాంధీ విమానాశ్రయానికి చేరుకోగా.. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఎంపీని సీఎం చంద్రబాబు ఆప్యాయంగా పలకరించారు.

## ప్రజా సమస్యలపై కలిసి పని చేద్దాం

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి ఎప్పుడూ ఉంటుందని నెల్లూరు నగర మేయర్ రూప్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. నెల్లూరు బాలాజీ నగర్ లోని సిపిఎం జిల్లా కార్యాలయంలో సిపిఎం జిల్లా ముఖ్య నాయకులతో ఆయన బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ వామపక్ష పార్టీలు అంటే తనకు ఎంతో గౌరవమని ప్రజా సమస్యలకు సంబంధించి పరిష్కారంలో తన వంతు భాగస్వామ్యం ఎప్పుడూ ఉంటుందన్నారు. ఈ సందర్భంగా సిపిఎం నేతలతో ఆయన కొన్ని విషయాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు,



సిపిఎం జిల్లా ఏం. మోహన్ రావు, సిఐటియు జిల్లా నేత అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ ఉన్నతికి అధ్యాపకులే కీలకం

### - జిఎం వేమిరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ధనలక్ష్మిపురం క్యాంపస్ ఉద్యోగులు - క్యాంపస్ ఆవరణలో మొక్కలు నాటిన విబిఆర్




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నారాయణ ధనలక్ష్మిపురం క్యాంపస్ ఉద్యోగులు బుధవారం నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. రెసిడెన్షియల్ క్యాంపస్ ప్రిన్సిపాల్స్, డీన్‌లు, కోర్ డీన్‌లు, ఏజీఎంలు డీజీఎంలు, అధ్యాపకులు సిబ్బంది వేమిరెడ్డికి పుష్పగుచ్చాలు అందించి శాలువాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి మాట్లాడుతూ నారాయణ విద్యాసంస్థల అభివృద్ధికి ఉద్యోగులే కీలకమన్నారు. ప్రతి ఏడాది లాగానే ఈ సంవత్సరం విద్యార్థులు మంచి ర్యాంకులతో ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని సూచించారు. నారాయణ విద్యాసంస్థల కీర్తి ప్రతిష్టలు దేశం నలుమూలల చాటి చెప్పాలని కోరారు. అనంతరం క్యాంపస్ ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షంచాల్సిన బాధ్యత మనందరిపై ఉందని విద్యార్థులకు తెలియజేశారు.



## ఎమ్మెల్యేలు, అధికారుల సమన్వయంతో ఔటర్ రింగ్ రోడ్డు ప్లాన్ సిద్ధం చేయండి : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ప్రజాప్రతినిధులు మరియు అధికారుల అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకొని ఔటర్ రింగ్ రోడ్డు ఫైనల్ ప్లాన్ సిద్ధం చేయాలని కోరారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్లా అధ్యక్షతన నెల్లూరు నగరంలోని కలెక్టరేట్‌లో నుడా అధికారులు మరియు ప్రజా ప్రతినిధులతో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఔటర్ రింగ్ రోడ్డు కోవూరు నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్ మరియు సర్వేపల్లి నాలుగు నియోజకవర్గాలతో ముడిపడి అంశమని క్షత్ర స్థాయిలో పరిస్థితులను తెలుసుకోకుండా ఎమ్మెల్యేలతో మాట్లాడకుండా ప్లాన్ రూపొందించడం తగదన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు గురించి స్థానిక అధికారులకు వివరించడంతో పాటు ప్రజల నుంచి ఎటువంటి అభ్యంతరాలు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఔటర్ రింగ్ రోడ్డు డిజైన్ రూపొందించే ఏజన్సీ పై ఉందన్నారు. పెరుగుతున్న ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలి అంటే రింగ్ రోడ్డు అవసరమేనని..అయితే ప్రజాప్రతినిధుల అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకొని అందరికి ఆమోద్యయోగంగా ఔటర్ రింగ్ రోడ్డు డిజైన్ చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, నుడా ఛైర్మెన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఇంచార్జ మేయర్ రూప్ కుమార్ యాదవ్, రూరల్ నియోజకవర్గ ఇంచార్జ్ కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, నెల్లూరు నగర కార్పరేషన్ మరియు బుచ్చి మున్సిపల్ కమీషనర్లు నందన్, బాలకృష్ణ, నుడా, రెవిన్యూ, ఇరిగేషన్, విద్యుత్, అటవీ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గూడూరు నారాయణలో మెడికల్ క్యాంప్

### - నారాయణ హెచ్ ఆర్ విభాగం ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** గూడూరు పట్టణంలోని స్థానిక సాయిబాబా నగర్‌నందు గల నారాయణ, కళాశాల, స్కూల్లో బుధవారం విద్యార్థులకు, సిబ్బందికి ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. నారాయణ విద్యాసంస్థల హెచ్ఆర్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ వైద్య శిబిరంలో నారాయణ మెడికల్ కళాశాలకు చెందిన జనరల్ ఫిజీషియన్, చిన్నపిల్లల దంత వైద్య నిపుణులు, కంటి వైద్య నిపుణులు, దంత వైద్య నిపుణులు పాల్గొని విద్యార్థులకు సిబ్బందికి వివిధ రకాల వ్యాధులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఆర్ మస్తానయ్య మాట్లాడుతూ విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన అవసరమన్నారు. నారాయణ విద్యాసంస్థల హెచ్ఆర్ విభాగం ఆధ్వర్యంలో ప్రతి ఏడాది వైద్య శిబిరాలు నిర్వహించి విద్యార్థులకు, సంస్థలో పనిచేసే అధ్యాపకులకు, ఉపాధ్యాయులు, సిబ్బందికి వివిధ రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నామన్నారు. అవసరమైన వారికి నారాయణ మెడికల్ కళాశాల మరియు వైద్యశాలలో చికిత్సలు అందజేస్తున్నామన్నారు. విద్యార్థులకు ఆరోగ్య నియమాలపై అవగాహన కల్పిం చడమే కాకుండా వైద్య పరీక్షలు నిర్వహించి సలహాలు సూచనలు ఇస్తున్నామన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను వారి తల్లిదండ్రులకు తెలియజేసి అవసరమైన చికిత్సలు నిర్వహిస్తున్నామన్నారు. నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి సూచనల మేరకు విద్యార్థులకు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. వివిధ విభాగాలకు చెందిన నిష్ణాతులైన వైద్య నిపుణులు ఈ వైద్య శిబిరంలో పాల్గొని విద్యార్థులకు, అధ్యాపకులకు సిబ్బందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సమస్యలపై అవగాహన పెంపొందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాల్ ఏజీఎంలు, డిజిఎంలు హెచ్ఆర్ సుభాష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## అమెరికా అధర్మానికి అంతెక్కడ

బలప్రయోగం, బెదిరింపుల ద్వారా వెనెజువెలా రాజకీయ భవిష్యత్తును నిర్ణయించేందుకు లేదా ఆ దేశంపై పెత్తనం చెలాయించేందుకు ఏ సభ్యదేశానికైనా హక్కు ఉందా? అనేదే భద్రతామండలి ముందు ప్రస్తుతం ఉన్న అంశం. ఇది ఐక్యరాజ్యసమితి అధికార పత్రం (చార్టర్)లోని సెక్షన్ 4తో నేరుగా ముడివడి వుంది. ప్రపంచ దేశాల ప్రాదేశిక సమగ్రత, రాజకీయ స్వాతంత్ర్యానికి వ్యతిరేకంగా బలప్రయోగం లేదా బెదిరింపులకు పాల్పడడాన్ని ఆ నిబంధన నిషేధించింది. ఆ నియమాన్ని సమర్థించి, స్థిరపరచడమా లేక ఉపేక్షించి వదిలి వేయడమా అనే విషయమై భద్రతా మండలి నిక్కచ్చిగా నిర్ణయం తీసుకోవాలి. ఆ నిబంధనను ధ్రువీకరించని పక్షంలో తీవ్రమైన పర్యవసానాలు సంభవిస్తాయి. 1947 నుంచి ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలలో తమకు ప్రతికూలంగా ఉన్న ప్రభుత్వాలను మార్చివేసి, సానుకూల ప్రభుత్వాలను ఏర్పాటు చేసేందుకు అమెరికా పదేపదే బలప్రయోగం, రహస్య చర్య, రాజకీయ కౌటిల్యానికి పాల్పడింది. ప్రచ్ఛన్న యుద్ధం ముగిసిన అనంతరం కూడా ఈ అధర్మ కార్యకలాపాలను అమెరికా కొనసాగించింది. భద్రతా మండలి అనుమతి, ఆమోదం లేకుండానే అమెరికా 1989 నుంచి ఇరాక్ (2003), లిబియా (2011), సిరియా (2011) నుంచి, హ్వొండురాస్ (2009), ఉక్రెయిన్ (2014), వెనెజువెలా (2002 నుంచి)తో సహా వివిధ దేశాలలో వ్యతిరేక ప్రభుత్వాలను కూల్చివేసి, అనుకూల పాలకులను అధికారానికి తీసుకు వచ్చేందుకు పూనుకుని చాలా వరకు సఫలమయింది. ఇందుకు అమెరికా సువ్యవస్థిత పద్ధతులను అనుసరించింది. బాహాట యుద్ధం, రహస్య గూఢచార కార్యకలాపాలు, అశాంతిని రగుల్కొల్పడం, సాయుధ బృందాలకు మద్దతు ఇవ్వడం, మాధ్యమాలను ఉపయోగించుకోవడం, సైనిక, పౌర అధికారులకు లంచాలు ఇవ్వడం, ప్రతికూల నేతలను హతమార్చడం, ఫాల్స్‌ఫ్లాగ్ కార్యకలాపాలు (యుద్ధానికి సాకులు సృష్టించడం, ప్రత్యర్థి నేతలను అప్రతిష్ఠ పాలుచేయడం, ప్రజాభిప్రాయాన్ని సానుకూలంగా రూపొందించడం మొదలైనవి), ఆర్థికవ్యవస్థను కుదేలుపరచడం మొదలైనవి ఆ పద్ధతులలో కొన్ని. ఈ అధర్మ చరిత్ర అంతా సవివరంగా లిఖితమై ఉంది. ఐక్యరాజ్యసమితి అధికార పత్రం నిర్దేశాలకు ఇవన్నీ పూర్తిగా విరుద్ధమైనవి. ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాలలో కొనసాగుతున్న హింసాకాండలు, సంఘర్షణలు, రాజకీయ అస్థిరత, ప్రజల బతుకులు బుగ్గిపాలు కావడం మొదలైన బాధాకర పరిణామాలన్నీ అమెరికా పాల్పడిన, పాల్పడుతోన్న ఆ అధర్మ చర్యల ఫలితాలే. వెనెజువెలా విషయంలో ఇటీవల అమెరికా వ్యవహరించిన తీరుతెన్నుల చరిత్ర అందరికీ తెలిసిందే. ఏప్రిల్ 2002లో వెనెజువెలా ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన తిరుగుబాటు గురించి అమెరికాకు ముందుస్తుగా తెలుసు. ఆ చర్యను పూర్తిగా ఆమోదించింది కూడా. 2010 దశకంలో, ముఖ్యంగా 2014లో ప్రభుత్వ వ్యతిరేక నిరసన ప్రదర్శనలు నిర్వహించిన పౌర సమాజ బృందాలకు ఆర్థిక అండదండలు పుష్కలంగా అందించింది. ఆ నిరసనకారులపై వెనెజువెలా ప్రభుత్వం తీవ్రచర్యలు తీసుకున్నప్పుడు అమెరికా దానిపై అనేక ఆంక్షలు విధించింది. 2017లో ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ సమావేశాల సందర్భంగా లాటిన్ అమెరికా నాయకులకు ఇచ్చిన ఒక విందు సందర్భంగా వెనెజువెలాలో ప్రభుత్వాన్ని కూల్చివేసేందుకై ఆ దేశాన్ని దురాక్రమించే ప్రతిపాదన గురించి నాటి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బహిరంగంగా చర్చించారు. 2017 నుంచి 2020 వరకు వెనెజువెలా ప్రభుత్వరంగ చమురు సంస్థపై అమెరికా విస్తృత ఆంక్షలు విధించింది. 2016-20 సంవత్సరాల మధ్య వెనెజువెలాలో చమురు ఉత్పత్తి 75 శాతం మేరకు పడిపోయింది. నిజమైన తలసరి జీడీపీ 62 శాతం మేరకు తగ్గిపోయింది. అమెరికా ఏకపక్షంగా వెనెజువెలాకు వ్యతిరేకంగా చేపట్టిన ఈ చర్యలను ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ పలుమార్లు ఖండించింది. 2019 జనవరి 23న వెనెజువెలా 'తాత్కాలిక అధ్యక్షుడు'గా జువాన్ గువాయిడోను అమెరికా ఏకపక్షంగా గుర్తించింది. ఆ తరువాత అయిదురోజులకు ఆ దేశంలో 700 కోట్ల డాలర్ల సార్వభౌమిక ఆస్తులను అమెరికా స్తంభింప చేసి, తాను గుర్తించిన తాత్కాలిక అధ్యక్షుడికి నిర్దిష్ట ఆస్తులపై అధికారాలు కల్పించింది. వెనెజువెలాకు వ్యతిరేకంగా అమెరికా అటువంటి కార్యకలాపాలకు రెండు దశాబ్దాలకు పైగా నిర్విరామంగా పాల్పడింది. అమెరికా ప్రపంచ వ్యాప్తంగా దుందుడుకు విధానాలనే అనుసరిస్తోంది. గత ఏడాది ఏడు దేశాలపై బాంబు దాడులు నిర్వహించింది. వాటిలో ఏ ఒక్కదానికీ భద్రతా మండలి అనుమతి లేదు. ఐక్యరాజ్యసమితి నియమ నిబంధనల ప్రకారం అవేవీ ఆత్మరక్షణకు నిర్వహించిన దాడులు కావు. గత నెలలో అధ్యక్షుడు ట్రంప్ ఐక్యరాజ్యసమితి సభ్యదేశాలు అయిన కొలంబియా, డెన్మార్క్, ఇరాన్, మెక్సికో, నైజీరియా మొదలైన దేశాలపై యుద్ధ చర్యలకు పూనుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. వెనెజువెలా కూడా ఆ హెచ్చరికల లక్ష్యంగా ఉంది. వెనెజువెలాపై అమెరికా జరిపిన దాడి, కొనసాగుతున్న నావికా దిగ్బంధనం స్వేచ్ఛకు దోహదం చేస్తుందా లేదా అణచివేతకు దారి తీస్తుందా అనే విషయాన్ని మదింపు చేయాలని భద్రతా మండలి సభ్యదేశాలకు విజ్ఞప్తి చేస్తున్నాం. అంతర్జాతీయ చట్టాన్ని కాపాడేందుకు, ఐక్యరాజ్యసమితి చార్టర్‌ను సంరక్షించేందుకు పూనుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము. మొదటి ప్రపంచ యుద్ధం ముగిసిన తరువాత అంతర్జాతీయ చట్టం (సార్వభౌమ రాజ్యాలు, అంతర్జాతీయ సంస్థలు, వ్యక్తుల మధ్య సంబంధాలను నియంత్రించే నియమ నిబంధనల, ప్రమాణాల వ్యవస్థ)ను అనువర్తింపచేయడం ద్వారా రాజ్యాల మధ్య ఘర్షణల నివారణ కోసం నానాజాతి సమితిని ఏర్పాటు చేశారు.

# 48వ వార్డులో మౌలిక వసతులకు కృషి చేయాలని జీవీఎంసీ కమీషనర్‌ను కోరిన గంకల కవిత అప్పారావు యాదవ్

**- వార్డు సమస్యలపై వినతి అందజేసి వార్డు పర్యటన చేసి సమస్యలు పరిష్కరించాలని కోరిన గంకల - ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న గంకల కవిత అప్పారావు యాదవ్ - గంకల కవిత అప్పారావు యాదవ్ వినతిపై సానుకూలంగా స్పందించిన జీవీఎంసీ కమీషనర్**





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖ నార్త్ కార్పొరేటర్లతో నార్త్ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజుతో కలిసి జీవీఎంసీ కమీషనర్ కేతాన్ గార్గ్ జీవీఎంసీ కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జీవీఎంసీ 48వ వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, జీవీఎంసీ బీజేపీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు యాదవ్ పాల్గొని వార్డు సమస్యలపై ప్రస్తావించారు. వార్డులో సమస్యల వలయంలో ఉన్న 48వ వార్డు సమస్యలపై జీవీఎంసీ కమీషనర్ పర్యటన చేయాలనీ కోరారు.
కొండ ప్రాంతం కావడంతో ప్రకృతి విపత్తులు, కాలక్రమేణా వస్తున్న సమస్యలు రోజురోజుకి పెరుగుతూ ఉన్నాయని, వార్డులో సమస్యలు పెరిగిపోతున్నాయని వివరించారు. న్యూ శ్రీనివాస్ నగర్, బాపూజీ నగర్, ఇందిరా నగర్ -1, ఇం దిరా నగర్ -2, ఇందిరా నగర్ -3, ఇందిరా నగర్ -4, ఇం దిరా నగర్ -5, రాంజీ ఎస్టేట్ ప్రాంతంలో సీసీ రోడ్లు నిర్మాణం, కాలువలు నిర్మాణం చేపట్టాలని, ఇందిరా నగర్ -1లో బబాక్స్ కల్వర్ట్ నిర్మాణం చేసి వర్ష కాలం ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని, ఇందిరా నగర్ -2లో మరమ్మత్తులకు గురి అయ్యిన అంగన్వాడీ భవనం తొలగించి వాటి స్థానంలో నూతన అంగన్వాడీ భవన నిర్మాణం చేయాలని, ఇందిరానగర్ -3లో కమ్యూనిటీ హాల్ వద్ద నూతన బోర్ ఏర్పాటు చేసి కమ్యూనిటీ హాల్‌కు మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఇందిరా నగర్ -4 లో ఉన్న కమ్యూనిటీ హాల్‌కు జి.ఐ రూఫ్ షెడ్ నిర్మాణం చేసి కమ్యూనిటీ హాల్‌కు వచ్చే ప్రజలు ఇబ్బందులు లేకుండా చేయాలని, నీలకంఠ నగర్, రామకృష్ణ నగర్, శివలింగ పురం, పల్నాటి కాలనీలో కొన్ని చోట్ల నూతన మెట్లు నిర్మాణం చేపట్టి, మెట్లకు ఇరువైపులా ఎస్.ఎస్ రైలింగ్ ఏర్పాటు చేసి మెట్ల మార్గాన్న వెళ్లే వారికి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. వీధి దీపాలు సరిగ్గా లేకపోవడం వలన చిల్లర దొంగతనాలు ఆకతాయిల ఆగడాలు ఎక్కువ అవుతున్నాయని నూతన వీధి దీపాలను ఏర్పాటు చేయాలనీ, వార్డులో అదనంగా పారిశుధ్య కార్మికులను నియమించాలని, పారిశుధ్య పనులకు కావాల్సిన పనిముట్లను ఏర్పాటు చేయాలనీ, వార్డులో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, స్మశాన వాటికకు సెక్యూరిటీ గార్డును, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, వార్డు అభివృద్ధిలో భాగంగా ఉన్న సమస్యలపై నూతనంగా టెండర్లను పిలవాలని కొరారు. వార్డులో పర్యటించి క్షేత్ర స్థాయి నుంచి నెలకొన్న సమస్యలు నేరుగా చూసి, వార్డు పరిధిలో అవసరమగు మౌలిక వసతులు పర్యవేక్షణ చేసి ప్రజల ఇబ్బందులను నేరుగా గమనించి పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరినట్టు గంకల కవిత అప్పారావు యాదవ్ తెలిపారు.

# కదిరి బాబురావుతో మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి భేటీ

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ విశాఖ పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావుతో భేటీ అయ్యారు. జిల్లా పార్టీ కార్యాలయానికి విచ్చేసిన ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి మాట్లాడుతూ వచ్చే మార్చిలో జరిగే జీవీఎంసి ఎన్నికల్లో వైసీపీ గెలుపు ఖాయం అన్నారు. ఒక బీసీ మహిళను విశాఖ మేయర్ పదవి నుంచి దించేసిన కూటమికి ఈ ఎన్నికల్లో ప్రజలు గుణ పాఠం చెబుతారని ఆయన జోష్యం చెప్పారు. విశాఖపట్నం దక్షణ నియోజకవర్గంలో వైసీపీ పటిష్టంగా ఉందాన్నారు. కోటి సంతకాల సేకరణ విజయవంతం చేశామని గుర్తు చేశారు. పార్టీ పరిస్థితి ఇతర విషయాలను చర్చించారు.



ఈ కార్యక్రమంలో వైసీపీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు కే కే రాజు, కుంభ రవి బాబు నేతలు జాన్ వేస్లీ, కొండా రాజీవ్ గాంధీ, ద్రోణంరాజు శ్రీ వాస్తవ్, సనపల రవీంద్ర భారత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించాలి : ఎస్సై తిరుమలరావు



**చేజర్ల, (రాజధాని వార్తలు):** చేజర్ల మండలం ఆదురుపల్లి కూడలిలో చేజర్ల ఎస్సై ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డుపై ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలను ఆపి పత్రాలు పరిశీలించారు. లైసెన్స్ లేకుండా, హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడుపుతున్న వారిపై పోలీసులు చలానాలు విధించారు. రహదారి ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని ఎస్సై సూచించారు. అలాగే మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టవిరుద్ధమని, తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని హెచ్చరించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఎస్సైతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొని వాహనదారులకు అవగాహన కల్పించారు. రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పోలీసులు పేర్కొన్నారు.

# చేజర్లలో 'పొలం పిలుస్తుంది' కార్యక్రమం

**చేజర్ల, (రాజధాని వార్తలు):** చేజర్ల మండలంలోని తూర్పుపల్లి, మాముడూరు రైతు సేవా కేంద్రాల్లో శుక్రవారం 'పొలం పిలుస్తుంది' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి హిమబిందు మాట్లాడుతూ చాంపియన్ ఫార్మర్‌ల వరి పొలాలను పరిశీలించి, పంటల్లో జింకు లోపం ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. రైతులు వెంటనే జింకు స్ప్రే చేయాలని సూచించారు. అలాగే ఎపిఎఫ్ఆర్ పోర్టల్‌లో ఇంకా నమోదు కాని రైతులు తమ సమీప రైతు సేవా కేంద్రంలో తక్షణమే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, సాగు చేసిన ప్రతి పంటను పంట నమోదు చేయాలని కోరారు. కార్యక్రమంలో తూర్పుపల్లి ఎంపీటీసీ సభ్యులు జి.కృష్ణారెడ్డి, ఎఈఓ ఎల్.సుజాత, విఎఎలు విజయతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.



# ప్రతి విద్యార్థి "స్కై" దశకి చేర్చేందుకు కృషి చెయ్యాలి



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** విద్యార్థుల్లో పఠన, వ్రాత సామర్థ్యాలను పెంపొందించి విద్యార్థులందరినీ "స్కై" దశలోకి తీసుకు వెళ్లేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారి పీ.పుల్లయ్య అన్నారు. రాష్ట్ర విద్యాశాఖ ఆదేశానుసారం 1వ తరగతి నుండి 5వ తరగతి విద్యార్థులకు "గ్యారెంటీ ఫ్లూయన్స్ లిటర్స్ అండ్ న్యూమరసి" 75 డేస్ ప్రోగ్రాంలో భాగంగా బుధవారం సామర్లకోటలోని బివిఆర్ మున్సిపల్ మోడల్ ప్రైమరీ పాఠశాలను మండల విద్యా శాఖధికారి పి పుల్లయ్య సందర్శించారు. పాఠశాలలో విద్యార్థుల పఠనం, వ్రాత ఎబిలిటీని పరిశీలించారు. జి ఎఫ్ ఎల్ ఎన్ ప్రోగ్రామ్‌లో భాగంగా విద్యార్థులను వారి రీడింగ్ ఎబిలిటీను బట్టి మూడు రకములుగా అనగా స్ట్రీమ్, మౌంటైన్, స్కైలుగా గుర్తించి అందరు విద్యార్థులను "స్కై" లోనికి చేర్చే విధంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఎంఈవో చెప్పారు. ఈ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి పుల్లయ్యతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణవేణి పాల్గొన్నారు.

# భీమా మహేష్‌కు పలువురు పరామర్శ



**అమలాపురం, (రాజధాని వార్తలు):** పితృవియోగంతో బాధ పడుతున్న సివిఆర్ రిపోర్టర్ పరమట బీమా మహేష్‌ను పలువురు నేతలు బుధవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ మండలం వన్నె చింతలపూడి గ్రామానికి చెందిన అమలాపురం నియోజకవర్గ సివిఆర్ రిపోర్టర్ పరమట భీమామహేష్ తండ్రి రాజ మోహన్ రావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. రాజమోహన్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు, సీనియర్ పాత్రికేయులు మండేలా బాబీ, కోనసీమ కేర్ ఆసుపత్రి అధినేత డాక్టర్ కారెం రవితేజ, ఇండుగుల ఆనంద్, పేరూరు సర్పంచ్ దాసరి అరుణా డేవిడ్, వన్నె చింతలపూడి మాజీ సర్పంచ్‌లు పాలాటి బాలయోగి, పరమట మోహన్ కుమార్, తాండవపల్లి మాజీ సర్పంచ్ పరమట శరత్ బాబు, వీసికే పార్టీ నాయకులు బొంతు రమణ, మాల మహానాడు నాయకులు జల్లి శ్రీనివాసరావు, బుద్ధ రాజు, మెండు డేవిడ్ అంబేద్కర్, బీఎస్పీ పార్టీ నాయకులు వడ్డీ వీరాస్వామి, ముత్తాబత్తులు రమణ, కైరశీ రాము, పాత్రికేయులు తదితరులు ప్రగాఢ సంతాపం తెలిపారు.

# బోడసకుర్రులో మెగా ఉచిత వైద్య శిబిరం



**అల్లవరం, (రాజధాని వార్తలు):** అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం బోడసకుర్రులో సాయి విశ్వాస్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం ఏర్పాటు చేసిన మెగా ఉచిత మెడికల్ క్యాంపును సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి ప్రారంభించారు. సాయి విశ్వాస్ హాస్పిటల్ అధినేత డాక్టర్ గంధం విశ్వనాథ్ గ్రామస్తులకు ఉచిత వైద్య సేవలు అందించారు. కార్పొరేట్ ఆసుపత్రులు గ్రామాలలో వైద్య శిబిరాల నిర్వహించి ప్రజలకు వైద్య సేవలు అందించడం అనారోగ్యాల పట్ల, వ్యాధులు పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం అభినందనీయమని సర్పంచ్ విజయలక్ష్మి అన్నారు. సుమారు 300 మంది ప్రజలకు వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. డాక్టర్ హిమాని, డాక్టర్ నవీన్ దత్తనాయక్, డాక్టర్ అసద్, డాక్టర్ పి.అనుదీప్, హాస్పటల్ సిబ్బంది వైద్య సేవలందించారు. ఈ కార్యక్రమంలోఎంపీటీసీ దొమ్మేటి శ్రీశాంతి భవాని, జనసేన నాయకులు రొక్కాల నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ అడపా వెంకటేశ్వరరావు, తెలుగుదేశం గ్రామ కమిటీ అధ్యక్షులు అరవ చంటి, రోళ్ల శ్రీను, దొమ్మేటి శ్యాంబాబు, ఇళ్ల శేషారావు, ముత్యాలు బాబి, చింతం శ్రీను, ముత్యాల దుర్గారావు, ఓలేటి పరమేశ్వరరావు, అయిల నాగేశ్వరరావు, దొమ్మేటి రాధాకృష్ణ, మొయిల గణపతి, తదితరులు పాల్గొన్నారు.

# వెండి తెరపై ఏఐ... మరీ ఇంత త్వరగానా?





ఈ మధ్య కాలంలో ఎక్కడ విన్నా, ఎక్కడ చూసినా ఏఐ అనేది వినిపిస్తూ, కనిపిస్తున్న విషయం తెల్సిందే. సోషల్ మీడియా ఓపెన్ చేస్తే చాలు ఏఐలో క్రియేట్ చేసిన అద్భుతాలు చాలానే కనిపిస్తున్నాయి. బాబోయ్ మరీ ఇంత నేచురల్‌గా ఒక పాత్రను క్రియేట్ చేయవచ్చా అని అంతా షాక్ అయ్యే విధంగా ఔత్సాహికులు ఏఐ ఆర్ట్‌ను సోషల్ మీడియాలో కనబర్చుతూ ఉన్నారు. అయితే పూర్తిగా ఏఐ తో రూపొందించే సినిమాలు రావడానికి ఇంకా చాలా సమయం పడుతుందని అంతా భావించారు. కానీ అతి త్వరలోనే ఏఐ సినిమా రాబోతుంది. పూర్తి ఏఐ టెక్నాలజీతో రూపొందబోతున్న సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చింది. ప్రముఖ దర్శకుడు, జాతీయ అవార్డ్ గ్రహీత రాజేష్ మపుస్కర్ దర్శకత్వంలో రూపొందబోతున్న ఏఐ సినిమా గురించి ప్రస్తుతం ఇండస్ట్రీ వర్గాల్లో ప్రముఖంగా చర్చ జరుగుతోంది. మరీ ఇంత త్వరగా ఏఐ సినిమానా అంటూ చాలా మంది ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పూర్తి ఏఐ టెక్నాలజీతో ఒక వెబ్ సిరీస్‌ను జియో హాట్ స్టార్ స్ట్రీమింగ్ చేస్తున్న విషయం తెల్సిందే. మహాభారత్ అనే ఈ వెబ్ సిరీస్ పూర్తి స్థాయి క్వాలిటీ లేదనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. క్వాలిటీ లెస్‌గా ఉందని, లో బడ్జెట్ సినిమా అన్నట్లుగా ఉంది అంటూ చాలా మంది విమర్శలు చేస్తున్నారు. ముఖ్యంగా పాత్రలకు సంబంధించిన హావభావాల విషయంలో విమర్శలు వినిపిస్తున్నాయి. వాటన్నింటిని పరిశీలించుకుంటూ, వారం వారం బెటర్‌గా ఇచ్చేందుకు జియో హాట్ స్టార్ వారు ప్రయత్నాలు చేస్తున్నారట. ఈ నేపథ్యంలో పూర్తి ఏఐ సినిమాను తీసుకు రావడం ఇప్పట్లో సాధ్యం కాకపోవచ్చు అని, థియేటర్‌లో రిలీజ్ చేయడం కోసం ఒక సినిమాను రూపొందించాలంటే ఇంకాస్త అడ్వాన్స్ టెక్నాలజీ అవసరం అవుతుందని నిపుణులు భావిస్తున్నారు. కానీ ఇదే టెక్నాలజీతో మంచి ఔట్ పుట్‌ను తీసుకు వచ్చేందుకు గాను ప్రయత్నాలు చేస్తున్నట్లు దర్శకుడు రాజేష్ మపుస్కర్ చెబుతున్నాడు. ఇండస్ట్రీలో ఏఐ పెరిగితే కార్మికులు రోడ్డున పడుతారు అని చాలామంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సినిమా ఇండస్ట్రీలో మరో ఐదేళ్ల తర్వాత ఏఐ వస్తుందని భావిస్తూ ఉంటే, ఇంత త్వరగా రావడం షాకింగ్‌గా ఉందని చాలా మంది అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై దర్శకుడు రాజేష్ మపుస్కర్ మాట్లాడుతూ... మనుషులు చేసే పనిని ఎప్పటికీ ఏఐ పూర్తిగా చేయడం సాధ్యం కాదు.ఏఐతో సినిమాలను రూపొందించినా కూడా మనుషులు పూర్తిగా లేకుండా సాధ్యం కాదని, కచ్చితంగా మనుషులు ప్రతి రంగంలోనూ ఉండాల్సిన అవసరం ఉంటుంది. అయితే అది కాస్త మ్యాన్ పవర్‌ను తగ్గిస్తుందని, అలాగే మంచి క్వాలిటీ ఔట్ పుట్‌ను అందిస్తుందనే అభిప్రాయంను వ్యక్తం చేశారు. ప్రస్తుతం సినిమాకు సంబంధించిన చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే ఈ సినిమా పూర్తి స్థాయి వివరాలు మీడియాకు వెల్లడించేందుకు దర్శకుడు రెడీ అవుతున్నాడు. సినిమా చరిత్రలో ఈ సినిమా ఒక మైలురాయిగా నిలువబోతున్నట్లు దర్శకుడు రాజేష్ మపుస్కర్ చెప్పుకొచ్చాడు. ఈ పూర్తి ఏఐ సినిమాకు 'చిరంజీవి హనుమాన్ : ది ఎటర్నల్' అనే టైటిల్‌ను ఖరారు చేయడం జరిగింది. ఈ సినిమాను ఇదే ఏడాది హనుమాన్ జయంతి రోజు విడుదల చేసే విధంగా ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటివరకు సినిమాను ఒక రకంగా చూసిన ప్రేక్షకులు భవిష్యత్తులో పూర్తి విభిన్నమైన సినిమాలను చూడబోతున్నారు. ఈ చిరంజీవి హనుమాన్ సినిమాకు మంచి స్పందన వస్తే వచ్చే ఏడాది నుంచే భారీ ఎత్తున ఏఐ సినిమాలు రూపొందడం జరిగే అవకాశాలు ఉన్నాయి. చాలా తక్కువ సమయంలో ఇంత స్పీడ్‌గా ఏఐ సినిమాలు వస్తాయని ఊహించలేదని ఇండస్ట్రీకి చెందిన వారు సైతం అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. 2030 సంవత్సరం వరకు ఏఐ పూర్తి సినిమా ఇండస్ట్రీ రూపురేఖలు మార్చే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# మహేష్, ఎన్టీఆర్ ఫ్యాన్స్‌కి కన్నుల విందు



టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు, యంగ్ టైగర్ ఎన్టీఆర్ మంచి స్నేహితులు అనే విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. వీరి అభిమానులు సోషల్ మీడియాలో, బాహాటంగా థియేటర్ల వద్ద గొడవ పడతారేమో కానీ, వీరిద్దరికి ఒకరంటే ఒకరికి చాలా గౌరవం, అభిమానం అనే విషయం ఇప్పటికే చాలా సందర్భాల్లో నిరూపితం అయ్యింది. ఇద్దరూ రెగ్యులర్‌గా కలిసి పార్టీల్లో పాల్గొనడం మొదలుకుని అనేక కార్యక్రమాల్లో పాల్గొనడం మనం చూస్తూ ఉంటాం. ఆ మధ్య ఎన్టీఆర్ సినిమా కోసం మహేష్ బాబు, మహేష్ బాబు సినిమా కోసం ఎన్టీఆర్ తమ వంతు సాయం అన్నట్లుగా ప్రమోషన్‌లోనూ భాగస్వామ్యం కావడం ఇండస్ట్రీ వర్గాల దృష్టిని ఆకర్షించింది. దాంతో ఇద్దరు హీరోల కాంబోలో ఫోటో కోసం అభిమానులు మీడియా వారు ఆసక్తిగా ఎదురు చూస్తూ ఉంటారు. ఇద్దరు హీరోల ఫోటో రాలేదు కానీ వారి భార్యల ఫోటో మాత్రం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఎన్టీఆర్ భార్య లక్ష్మి ప్రణతితో పాటు మహేష్ బాబు భార్య నమ్రత శిరోద్కర్‌లు బర్త్‌డే పార్టీలో పాల్గొన్నారు. నమ్రతకి అత్యంత సన్నిహితురాలు అయిన స్వాతి పుట్టిన రోజు సందర్భంగా పెద్ద పార్టీని ఏర్పాటు చేయడం జరిగింది. ఆ పార్టీలో పలువురు టాలీవుడ్ సెలబ్రిటీలు పాల్గొన్నారు. ఇదే బర్త్‌డే పార్టీలో మాజీ హీరోయిన్ అయిన నమ్రత సింపుల్ అండ్ బ్యూటీఫుల్ ఔట్ ఫిట్‌లో కనిపించి అందరిని సర్‌ప్రైజ్ చేసింది. ఇండస్ట్రీలో అడుగు పెట్టి చాలా కాలం అయింది, ఇక పిల్లలు ఇద్దరు పెద్ద వారు అయినా, వయసు పెరుగుతున్నా నమ్రత చాలా అందంగా పాతికేళ్ల హీరోయిన్ మాదిరిగా ఉందంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ స్థాయిలో అందంగా ఉండటంతో ఇప్పటికీ నమ్రతను చాలా మంది రీ ఎంట్రీ ఎప్పుడు ఇస్తారు అంటూ ప్రశ్నిస్తున్నారు. ఆమె మాత్రం రీ ఎంట్రీ విషయంలో అసలు ఆసక్తిని కనబర్చడం లేదు. నమ్రత నటిస్తానంటే వెంటనే పది సినిమాలు ఆమె చేతిలో పడుతాయి అనడంలో సందేహం లేదు. ఇదే పార్టీలో పాల్గొన్న లక్ష్మి ప్రణతి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈమె చాలా అరుదుగా మాత్రమే సోషల్ మీడియాలో కనిపిస్తూ ఉంటారు. అయితే కనిపించిన ప్రతిసారి కూడా ఈమె ఫోటోలు వైరల్ కావడం మనం చూస్తూ ఉంటాం. ఎన్టీఆర్‌కి జోడీగా ఎప్పటికీ క్యూట్‌గా అందంగా లక్ష్మి ప్రణతి కనిపిస్తూ ఉంటారు. సినిమాలకు దూరంగా ఉన్నప్పటికీ ఎన్టీఆర్ భార్య కావడంతో ఈమె గురించి మీడియాలో రెగ్యులర్‌గా వార్తలు వస్తూనే ఉంటాయి. తాజాగా మరోసారి ఈమె ఇలా బర్త్‌డే వేడుకలో పాల్గొన్న కారణంగా వార్తల్లో నిలిచింది. ఇద్దరు కొడుకులకు తల్లిగా బాధ్యతలు నిర్వర్తిస్తూనే, ఎన్టీఆర్ బిజీగా ఉండటంతో కుటుంబ బాధ్యతలు నిర్వర్తిస్తూ, వ్యాపార విషయాలను చూసుకుంటుంది. దాంతో ఇలాంటి కార్యక్రమాలకు ఆమె పాల్గొనేందుకు ఆహ్వానాలు రెగ్యులర్‌గా అందుకుంటూనే ఉంటుంది. అయితే అప్పుడప్పుడు మాత్రమే లక్ష్మి ప్రణతి ఇలా పార్టీల్లో కనిపిస్తూ ఉంటారు. ఇక ఎన్టీఆర్ సినిమా విషయానికి వస్తే ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో సినిమాను చేస్తున్నాడు. కేజీఎఫ్, సలార్ సినిమాల తర్వాత ప్రశాంత్ నీల్ చేస్తున్న సినిమా కావడంతో అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఈ సినిమాను దర్శకుడు ప్రశాంత్ నీల్ రూపొందిస్తున్నాడు. ఈ సినిమాకు డ్రాగన్ అనే టైటిల్ ను పరిశీలిస్తున్నారు అనే వార్తలు వస్తున్నాయి. అయితే అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది. ఇక మహేష్ బాబు సినిమా గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన పని లేదు. టాలీవుడ్ జక్కన్న రాజమౌళి దర్శకత్వంలో మహేష్ బాబు హీరోగా వారణాసి సినిమా రూపొందుతున్న విషయం తెల్సిందే. ఆ సినిమా షూటింగ్ ప్రారంభం అయినప్పటి నుంచి ఇప్పటి వరకు ఎన్నో రకాల పుకార్లు షికార్లు చేస్తూనే ఉన్నాయి. వాటన్నింటికి వచ్చే ఏడాదిలో ఖచ్చితంగా రాజమౌళి సమాధానం చెప్పడం ఖాయం అని అభిమానులు చాలా నమ్మకంగా ఉన్నారు.

# 4.69 కోట్లతో రష్మిక నెం.1



హీరోయిన్ రష్మిక మందన్న ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్ హీరోయిన్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఎందుకంటే టాలీవుడ్‌లో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ దక్కించుకుని, ఇంకా పలు తెలుగు సినిమాలు చేస్తోంది. మరోవైపు తమిళ సినిమాలు వరుసగా చేస్తూనే ఉంది. ఇక సొంత భాష అయిన కన్నడంలోనూ ఈమె సినిమాలు చేస్తూనే ఉంది. మరోవైపు బాలీవుడ్‌లో ఆగకుండా సినిమాలు చేస్తూనే ఉంది. అందుకే పాన్ ఇండియా రేంజ్‌లో ఈమెను స్టార్ హీరోయిన్ అంటూ అభిమానులు పిలుచుకుంటున్నారు. నేషనల్ క్రష్ అంటూ అభిమానులు పిలుచుకునే ఈ అమ్మడు తాజాగా నెం.1 స్థానంలో నిలిచింది. హీరోయిన్‌గా కాకుండా పన్ను చెల్లించే విషయంలో ఈమె నెం.1గా నిలిచి అందరినీ సర్‌ప్రైజ్ చేసింది. కేవలం హీరోయిన్‌గానే కాకుండా కుటుంబంకు చెందిన వ్యాపారాల్లోనూ భాగస్వామ్యం ఉన్న కారణంగా రష్మిక అత్యధిక పన్ను చెల్లించినట్లు తెలుస్తోంది. ఒక జాతీయ మీడియా సంస్థ కథనం అనుసారంగా రష్మిక మందన్న ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మూడు త్రైమాసికాలకు కలిపి ఏకంగా 4.69 కోట్ల పన్ను చెల్లించింది. కన్నడకు చెందిన హీరోయిన్స్ ఈ స్థాయిలో పన్ను చెల్లించడం చాలా అరుదుగా మాత్రమే జరుగుతుంది. పైగా రష్మిక సొంత జిల్లా అయిన కొడగులో పన్ను చెల్లించిన వారు అందరితో పోల్చితే అత్యధిక పన్ను చెల్లింపుదారుగా రష్మిక నిలిచి నెం.1 స్థానంను దక్కించుకుంది. హీరోయిన్‌గా ఆమె చేస్తున్న వరుస సినిమాలకు కోటాను కోట్ల పారితోషికం అందుకుంటూ ఉంది. పైగా ఈమె ఇటీవల లేడీ ఓరియంటెడ్ సినిమాను చేయడం వల్ల, లాభాల్లో వాటాను సైతం తీసుకుందనే వార్తలు వచ్చాయి. దాంతో ఆమె పారితోషికం అత్యధికంగా అంది ఉంటుంది అనేది చాలా మంది మాట. అందుకే ఈమె తన ఆదాయంకు తగ్గట్లుగానే భారీ మొత్తంలో పన్నును చెల్లించింది అంటూ ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. రష్మిక మందన్న సినిమాల విషయానికి వస్తే ఇటీవలే ది గర్ల్ ఫ్రెండ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా కమర్షియల్ ఫలితాన్ని పక్కన పెడితే ఒక మంచి డీసెంట్ ఫిల్మ్‌గా, ఆలోచింపజేసే విధంగా ఉంది అంటూ రివ్యూలు దక్కించుకుంది. మంచి సినిమాలో నటించావు అంటూ చాలా మంది రష్మిక మందన్నను అభినందించారని తెలుస్తోంది. రష్మిక గత ఏడాదిలో ఏకంగా ఛావా, సికిందర్, కుబేరా, థమా, ది గర్ల్ ఫ్రెండ్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సికిందర్ మినహా మిగిలిన అన్ని సినిమాలు ఈమెకు మంచి పేరును తెచ్చి పెట్టాయి. అందుకే గత ఏడాది ఆమెకు చాలా కలిసి వచ్చిందని అంటారు.

# ప్రభాస్ 'రాజా సాబ్.. గోల్డెన్ ఛాన్స్ ఎలా యూజ్ చేసుకుంటుందో?



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన తాజా చిత్రం రాజా సాబ్ ఎట్టకేలకు ప్రేక్షకుల ముందుకు రానుంది. రేపు (జనవరి 9) గ్రాండ్‌గా థియేటర్లలో విడుదలకు సిద్ధమైన ఆ సినిమాకు ఈ రోజు (జనవరి 8) రాత్రి నుంచే ప్రత్యేక ప్రీమియర్ షోలు పడనున్నాయి. ఇలాంటి సమయంలో విజయ్ నటించిన జన నాయగన్ అనూహ్య కారణాలతో వాయిదా పడటం రాజాసాబ్‌కు మంచి అవకాశంగా మారింది. నిజానికి తమిళనాడు, ఓవర్సీస్ మార్కెట్లలో జన నాయగన్ అడ్వాన్స్ బుకింగ్స్ రాజాసాబ్‌ను మించి కనిపించాయి. అయితే అనూహ్య పరిణామాల వల్ల జన నాయగన్ విడుదలను వాయిదా వేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ చిత్రం జనవరి 9న విడుదల కాదని స్పష్టత వచ్చింది. కొత్త విడుదల తేదీని ఈ రోజే ప్రకటించే అవకాశం ఉంది. దీంతో రాజా సాబ్‌కు పోటీ లేకుండా పెద్ద ఎత్తున థియేటర్లు దక్కాయి. రాజా సాబ్ మూవీ తెలుగు రాష్ట్రాల్లో భారీ ఎత్తున విడుదల అవుతోంది. ప్రభాస్ మార్కెట్, పండుగ వాతావరణం, పోటీ లేకపోవడం సినిమాకు ప్లస్‌గా మారాయి. అడ్వాన్స్ బుకింగ్స్ కూడా మంచి రెస్పాన్స్ వచ్చింది. ముఖ్యంగా ఈ రోజు పడే ప్రీమియర్ షోల నుంచి పాజిటివ్ టాక్ వస్తే, బుకింగ్స్ ఒక్కసారిగా జంప్ అవ్వడం ఖాయం. బుకింగ్స్ ట్రెండ్స్‌లో ఫుల్ చేంజ్ వస్తుంది. జన నాయగన్ వాయిదాతో నార్త్ ఇండియా, అమెరికా సహా ఇతర ఇంటర్నేషనల్ మార్కెట్లలో రాజాసాబ్‌కు క్లియర్ డామినేషన్ దక్కింది. వీకెండ్‌లో మెయిన్‌గా రాజాసాబ్ దే హవా ఉండేలా పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రభాస్ కు నార్త్ ఇండియాలో ఇప్పటికే మంచి క్రేజ్ ఉండటంతో.. హారర్ ఫాంటసీ జానర్ కొత్తదనం కలిసి ఓపెనింగ్స్‌ను మరింత పెంచే అవకాశం ఉంది. గోల్డెన్ ఛాన్స్‌ను ఎలా వాడుకుంటుంది? మొత్తంగా చూస్తే రాజా సాబ్ కు ఒక గోల్డెన్ ఛాన్స్ దక్కింది. పెద్ద సినిమాల పోటీ లేకపోవడం, ప్రభాస్ స్టార్ పవర్, పాన్ ఇండియా రిలీజ్ అన్నీ కలిసి సినిమా రిజల్ట్‌ను డిసైడ్ చేయనున్నాయి. అయితే గోల్డెన్ ఛాన్స్‌ను పూర్తిగా వాడుకోవాలంటే ఒక్కటే కీలకం అదే మౌత్ టాక్. ప్రీమియర్ షోల నుంచే స్టోరీ, హారర్ ఎలిమెంట్స్, ఎంటర్టైన్మెంట్ ప్రేక్షకులను ఆకట్టుకుంటే, రాజా సాబ్ కలెక్షన్లు అంచనాలను మించే అవకాశం ఉంది. ఏదేమైనా ప్రభాస్ సినిమా ఎంతవరకు గోల్డెన్ ఛాన్స్‌ను యూజ్ చేసుకుంటుందన్నది వేచి చూడాలి.

# పెనుముప్పు తప్పింది...మంటలు అదుపులో ఉన్నాయి

### - త్వరలో వెల్ క్యాపింగ్ పనులు పూర్తి అవుతాయి - ప్రజలెవ్వరూ భయభ్రాంతులకు గురి కాకుండా ఇళ్లకు చేరుకోవచ్చు

**అమలాపురం, (రాజధాని వార్తలు):** అంబేద్కర్ కోనసీమ జిల్లా మల్కిపురం మండలం ఇరుసుమండలో ఓఎన్జిసి మోరి 5 వెల్ నుండి గ్యాస్ లీకేజీ మంటలు అదుపులోకి వచ్చాయని త్వరలో క్యాపింగ్ పనులు పూర్తవుతాయని ఇరుసుమండ, గుబ్బలవారి పాలెం, చింతలపల్లి, లక్కవరం గ్రామ ప్రజలకు ఎటువంటి ప్రమాదం లేదని యధావిధిగా ఇళ్లకు చేరుకొని జీవనాన్ని సాగించవచ్చునని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ తెలిపారు. అమలాపురం కలెక్టరేట్ వద్ద బుధవారం జిల్లా కలెక్టర్, రాజోలు శాసనసభ్యులు దేవవరప్రసాద్, ఓఎన్జిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు విక్రమ్ సక్సేనా, శాంత నూరుదాస్‌లు పాత్రికేయులు సమావేశం నిర్వహించి గ్యాస్ లీకేజ్ సంఘటన ప్రస్తుత స్థితిగతులను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 5వ తేదీ ఉదయం 11:30 గంటలకు గ్యాస్ లీకేజీ సంఘటన జరిగి 12:30 గంటలకు మంటలు వ్యాపించాయని స్థానికంగా ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారని అన్నారు. నరసాపురం నుండి ప్రత్యేక రిగ్గును స్థానికంగా తీసుకుని వచ్చి నియంత్రణ చర్యలు చేపట్టారన్నారు. 5 పంపులతో వాటర్ అంబ్రెల్లా ఏర్పరచి మంటల వేడి తీవ్రతను అరికట్టడం జరిగిందని, నేటి సాయంత్రానికి పూర్తిగా మంటలు అదుపులోకి వచ్చాయని త్వరలో వెల్ క్యాపింగ్ పనులు చేపడతా



రని ఆయన వెల్లడించారు. 10 మీటర్ల వ్యాసార్థంలో ఉన్న మంటలను బృందాల నియంత్రణ చర్యలు కొనసాగుతున్నాయన్నారు. బ్లో అవుట్ మూలంగా ఏర్పడిన ఆస్తి నష్టాలపై అంచనాలు రూపొందించడం ప్రారంభమైందని, అదేవిధంగా నాలుగు గ్రామాల ప్రజలకు సహాయం అందించేందుకు నివే దిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. రాజోలు శాసన సభ్యులు దేవ వరప్రసాద్ మాట్లాడుతూ గ్యాస్ లీక్ అయిన ఇరుసుమండ ప్రక్క మూడు గ్రామాల ప్రజలు భేతావాహులై భయాందోళనలకు గురై వృద్ధులను, గర్భిణీ స్త్రీలను, అనారోగ్యంతో బాధప డుతున్న అనేక మంది ప్రాణ భయంతో పక్క గ్రామాలకు చేరుకోవడం ఆశ్చర్యాన్ని కలిగించిందన్నారు. ఓఎన్జిసి పరంగా మౌలిక వసతులు, జాగ్రత్తలు తీసుకొని కారణంగా రిగ్గు రావడానికి,పంపులు ఏర్పాటు చేయడానికి చాలా సమయం పట్టిందని అదృష్టవశాత్తు పెద్దగా నష్టం సంభవించలేదని ఆయన స్పష్టంచేశారు. నాలుగు గ్రామాల ప్రజలకు రెండు రోజులలో ఓఎన్జిసి ప్రతినిధులు బ్లో అవుట్ నియంత్రణ చర్యలు ముమ్మరం చేయడం ద్వారా ప్రజలలో ధైర్యాన్ని నింపి భరోసాను ఇచ్చారన్నారు. కేవలం 10 శాతం మంది తప్ప మిగతా వారందరూ సాధారణ జీవనం యధావిధిగా కొనసాగిస్తున్నారన్నారు. ఓఎన్జిసి ప్రతినిధులు వెల్స్ రీఓపెన్ సందర్భంగా అన్ని జాగ్రత్తలు, ప్రజల భద్రత మంచి అంశాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదృష్టవశాత్తు పెద్దగా నష్టం సంభవించలేదని నష్టం సంభవిస్తే పరిస్థితి ఏంటని ఆయన ఓ ఎన్ జి సి ప్రతినిధులను ప్రశ్నించారు. ప్రజా ప్రతినిధులుగా తాము ప్రజలకు జవాబుదారీగా ఉన్నామని ఇటు వంటి సందర్భాలలో వారికి ఏమి జవాబు ఇవ్వగలమని నిలదీశారు. కోనసీమ ప్రాంతంలో గ్యాస్ బావులు ఎన్ని ఉన్నాయి, రీ ఓపెన్ సందర్భంలో తీసుకుంటున్న జాగ్రత్త చర్యలు గూర్చి ముందుగా తెలపాలని రీఓపెన్ చేస్తున్నట్లయితే ఆ బావుల వద్ద జాగ్రత్త చర్యల ద్వారా ప్రజలకు భరోసా ఇవ్వాలని సూచించారు. రీఓపెన్ చేసే సందర్భాలలో సమా చారాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు. ఏదైనా సంభవిస్తే వెంటనే నియంత్రణ చేపట్టే సాంకేతిక పరిజ్ఞానాన్ని, యంత్ర పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ముందస్తు జాగ్రత్త చర్యలు పాటించకుండా, ప్రజలకు సమాచారం ఇవ్వకుండా వెల్స్ రీ ఓపెన్ కార్యకలాపాలు నిర్వహించరాదని ఆయన ఖరాకండిగా ఓఎన్జిసి ప్రతినిధులకు సూచించారు. భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులు కోరారు. ఇరుసమండ, గుబ్బలవారి పాలెం, లక్కవరం, చింతపల్లి గ్రామాలకు ఒక కామన్ ఫెసిలిటీ సెంటర్ ఓఎన్జిసి నిర్మించాలన్నారు. ఈ ప్రాంత చమురు సహజవాయువులను తరలించుకు వెళుతున్నారని కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద స్థానికంగా యువతకు ఓఎన్జిసి కార్యకలాపాలలో ఉద్యోగ అవకాశాలు కల్పిం చాలన్నారు. చుట్టుపక్కల 60 గ్రామాలకు కేంద్రంగా ఉన్న లక్కవరంలో రూ.25 కోట్లతో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించి ఈ ప్రాంత ప్రజలకు ఆరోగ్య భద్రతకు అండగా నిలవాలన్నారు. ఈ సమావేశంలో ఓఎన్జిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు విక్రమ్ సక్సేన, శాంత నూరు దాస్ తదితరులు పాల్గొన్నారు.

## రామాయపట్నం పోర్ట్ మొదటి విడత నిర్మాణ పనులు దాదాపు 80 శాతం పూర్తి





**కందుకూరు, (రాజధాని వార్తలు):** ప్రకాశం జిల్లాకు తలమానికంగా మారనున్న రామాయపట్నం పోర్ట్ మొదటి విడత నిర్మాణ పనులు దాదాపు 80 శాతం పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. ఆయన రామాయపట్నం పోర్టును సందర్శించారు. పోర్టు నిర్మాణ పనులు, భూసేకరణపై సంబంధిత అధికారులతో తొలుత కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీ.హిమవంశీతో కలిసి ఆయన సమీక్షించారు. ఆయా పనులలో పురోగతిని అధికారులు, పోర్టు నిర్మాణ కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టరుకు వివరించారు. పనులు త్వరగా పూర్తయ్యాలా చర్యలు తీసుకోవాలని వారిని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం సముద్రంలోకి వెళ్లి బెర్తుల పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ఇటీవల జరిగిన జిల్లాల పునర్విభజనలో భాగంగా కందుకూరు డివిజన్ పరిధిలోని కందుకూరు, గుడ్లూరు, ఉలవపాడు, లింగసముద్రం, వలేటివారిపాలెం 5 మండలాలు ప్రకాశం జిల్లాలో కలవడంతో అందులో భాగంగా నిర్మాణంలో ఉన్నటువంటి రామాయపట్నం పోర్టు కూడా ప్రకాశం జిల్లా పరిధిలోకి రావడం జరిగిందన్నారు. రామాయపట్నం పోర్టు పనుల పురోగతిని పరిశీలించేందుకు మొదటిసారిగా రావడం జరిగిందన్నారు. పోర్టు పనులపై జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేస్తూ పోర్టుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ కూడా దాదాపు పూర్తి కావడం జరిగిందన్నారు. మొదటి విడత పనులు దాదాపు 80 శాతం పూర్తి కావడం జరిగిందని తెలిపారు. ఈ సంవత్సరం ఏప్రిల్ నాటికి పోర్టు పనులు పూర్తి చేసి ప్రభుత్వానికి అప్పగించే విధంగా నిర్మాణ సంస్థ అయిన నవయుగ కంపెనీ పనిచేస్తున్నదన్నారు. ప్రకాశం జిల్లాకు రామాయపట్నం పోర్టు తలమానికంగా మారనున్నదని, ఈ పోర్టు అందుబాటులోకి వస్తే దాని అనుబంధంగా వివిధ కంపెనీలు రావడంతో ప్రజలకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. పోర్టుతో పాటు బిపిసిఎల్ రిఫైనరీ రావడం జరుగుతుందని, ఇప్పటికే వైజాగ్‌లో ఒక బిపిసిఎల్ రిఫైనరీ ఉందన్నారు.

రాష్ట్రంతో పాటు ప్రకాశం జిల్లాకు రామాయ పట్నం, బిపిసిఎల్ ప్రాజెక్టులు చాలా ప్రాధాన్యమైనవిగా చెప్పుకో వచ్చన్నారు. పోర్టు నిర్మాణం త్వరగా పూర్తి చేసేందుకు ప్రభుత్వ పరంగా అవసరమైన సహాయ సహకారాలు అందించడం జరుగు తుందని, రెవెన్యూ అధికారులు ఇక్కడ అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. అనంతరం నిర్వాసిత ప్రజలకు తెట్టులో నిర్మిం చిన పునరావాస కాలనీని కలెక్టర్ సందర్శించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట కోర్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజశేఖర్, నవయుగ కాంట్రాక్టర్ కంపెనీ ప్రతినిధి నారాయణ, మ్యారీ టైమ్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శివరాం, బీపిసిఎల్, ఇండోసోల్ కంపెనీల ప్రతినిధులు, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రైల్వే కార్మికులే రైల్వేకు వ్యవస్థకు వెన్నెముక : ఎంపీ గురుమూర్తి

**రేణిగుంట, (రాజధాని వార్తలు):** సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ (సిఆర్ఎస్ బ్రాంచ్) ఆధ్వర్యంలో తిరుపతిలో నివాసం ఉంటున్న తిరుపతి ఎంపీ గురుమూర్తిని బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీకి దుస్సాలతో ఘనంగా సత్కరించి, పుష్పగుచాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. యూనియన్ ప్రతినిధులు ఎంపీకి రైల్వే కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను వివరించారు. ముఖ్యంగా ఉద్యోగ భద్రత, పదోన్నతుల ఆలస్యం, ఖాళీ పోస్టుల భర్తీ, పని ఒత్తిడి, సంక్షేమ పథకాల అమలులో లోపాలు వంటి అంశాలను ఎంపీ దృష్టికి తీసుకు వచ్చారు. దీనిపై స్పందించిన ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ, రైల్వే కార్మికుల సమస్యలను బడ్జెట్ సమావేశాల్లో ప్రస్తావిస్తాం అని, రైల్వే కార్మికులే రైల్వే వ్యవస్థకు వెన్నెముక అని పేర్కొన్నారు. కార్మికులు సంతోషంగా ఉంటేనే సంస్థ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. రాబోయే పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో రైల్వే కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అలాగే కేంద్ర బడ్జెట్‌లో రైల్వే రంగానికి తగిన ప్రాధాన్యత కల్పించి, కార్మికుల సంక్షేమానికి అనుకూల



నిర్ణయాలు తీసుకునేలా ప్రయత్నిస్తానని ఎంపీ స్పష్టం చేశారు. నూతన సంవత్సరంలో రైల్వే కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మజ్దూర్ యూనియన్ బ్రాంచ్ సెక్రటరీ బాబు, చైర్మన్ సదాశివరెడ్డి, ట్రెజరర్ మునికుమార్, ఆఫీస్ బేరర్స్ హెన్రీ, పాల్, చంద్రనాయక్, గాండీవం, బీసీ సభ్యులు రాజేష్, పీఆర్ వెంకటరమణ, ఉమేష్ నాయుడు, హేమంత్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలి



**రేణిగుంట, (రాజధాని వార్తలు):** విద్యార్థులు అందరూ కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ గౌరీశంకర్‌రావు కోరారు. ఆయన రేణిగుంట జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పిఎం శ్రీ పాఠశాలలో కిచెన్ గార్డెన్, సైన్స్ ల్యాబ్, లైబ్రరీ తరగతి గదుల నిర్మాణాలను పరిశీలించారు. తరగతి గదుల నిర్మాణంపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఉపయోగపడే విధంగా తరగతులను జరిపించడానికి తగిన ఏర్పాట్లను చేసుకోవాల్సిందిగా సూచించారు. ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థినులతో త్వరలో జరగబోయే పబ్లిక్ పరీక్షలకు ఏ విధంగా సన్నద్ధం అవుతున్నారో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. పీఎం శ్రీ నిధుల ద్వారా పాఠశాలకు కావలసినటువంటి మౌలిక సదుపాయాలకు ఎంత ఖర్చు చేశారో ఇంకా ఏ పనులు పెండింగ్లో ఉన్నవో వివరాల కోసం సమగ్ర శిక్ష అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ సారధి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్యామల, పిజి టీచర్ మోహన్ నాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడికి ఘన సన్మానం

**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** దశాబ్దాల కాలం నుండి తెలుగు దేశం పార్టీకి విశేష సేవలు అందించిన రాయచోటి మాజీ శాసన సభ్యులు స్వర్గీయ పాలకొండల రాయుడు కుమారుడు సుగవాసి ప్రసాద్‌బాబుకి ఇటీవల రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులుగా నియమించారు. గతంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడిగా వ్యవహరించారు. అందులో భాగంగా ప్రసాద్‌బాబుని రాయచోటిలోని ఆయన స్వగృహంలో టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్ మర్యాదపూర్వకంగా కలిసి శ్రీకాళహస్తీశ్వర స్వామివారి తీర్థ ప్రసాదాలు, స్వామి అమ్మవార్ల చిత్రపటం, కలంకారి కండువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కంఠ మునీంద్ర, కంఠ సుబ్బు, తుమ్మ



బాల, బాబు నాయుడు, జాజాల మురళి, బద్రి, అజయ్, బలరాం తదితరులు పాల్గొన్నారు.



## ఢిల్లీలో సీఎం చంద్రబాబుకు స్వాగతం పలికిన నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఢిల్లీలో స్వాగతం పలికారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ధ్యేయంగా పలువురు కేంద్ర మంత్రులను కలిసేందుకు ఢిల్లీ పర్యటనకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఢిల్లీలోని ఇందిరా గాంధీ విమానాశ్రయానికి చేరుకోగా నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి స్వాగతం పలికిన సందర్భంలో సిఎం ఆప్యాయంగా పలకరించారు.

## ఏఎంసి చైర్మన్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరికలు

**నాయుడుపేట, (రాజధాని వార్తలు):** ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలు నచ్చి ఓజిలి మండలంలోని వజ్జావారిపాలెం భువనగిరి పాలెం, అర్మేనిపాడు, చిలమానుచేను గ్రామాల నుండి యువత నాయు డుపేట ఏఎంసీ చైర్మన్, జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ ఉయ్యాల ప్రవీణ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. పార్టీలో చేరిన యువకులకు ఉయ్యాల ప్రవీణ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉయ్యాల ప్రవీణ్ మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖని నిజాయితీగా, పారదర్శకంగా నిర్వహిస్తున్న తీరును చూసి, గ్రామాల్లో ఆయనకి పెరుగుతున్న ఆదరణను చూసి, పవన్ కళ్యాణ్‌లాంటి సమర్థవంతమైన నాయకత్వంలో ముందుకు నడవాలని గ్రామ యువత నిర్ణయించుకొని పార్టీలో చేరారని తెలియజేశారు. ఓజిలి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు ఎర్రమాకు గోపి, మండల నాయకులు తాటిపర్తి శోభన్ బాబు, కోటి, కుందాం పిఏసిఎస్ డైరెక్టర్ గురునాథం నాయకుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిచారు. యనమాల ప్రేమ్ కుమార్, తురక శ్రీను, మల్లి సాయికుమార్, మల్లి శశికుమార్, గోజి



శ్రీను, యనమల నందగోపాల్, పవన్ కళ్యాణ్, దేవరపల్లి నాగరాజు, ఓజిలి శ్రీనివాసులు, కరణం నాని, మణిలతోపాటు పలువురు కార్యకర్తలను జనసేన నాయకులు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు అట్ల కృష్ణారావు, ఏఎంసి డైరెక్టర్ గిండి సతీష్, పోలేరమ్మ టెంపుల్ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ బాలు శెట్టి, కుంపటి శ్రీను వీరమహిళలు రోహిణి, హేమ జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతమే లక్ష్యం

## - వైయస్సార్సీపీ విశాఖ జిల్లా అధ్యక్షులు కేకే రాజు




**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా, నియోజకవర్గాల పరిధిలోని వార్డు మరియు జిల్లా స్థాయి కమిటీల నియామక ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని విశాఖ జిల్లా అధ్యక్షులు కేకే రాజు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మద్దిలపాలెంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లాలోని ఏడు నియోజకవర్గాల ఇన్‌చార్జిలతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో సుమారు 7,000 మందిని జిల్లా మరియు వార్డు స్థాయి కమిటీ సభ్యులుగా చేర్చుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు కేకే రాజు వెల్లడించారు. ఇప్పటికే మెజారిటీ కమిటీలు పూర్తయ్యాయని, ఇంకా ఎక్కడైనా ఖాళీలు ఉంటే వాటిని వెంటనే భర్తీ చేయాలని ఇన్‌చార్జిలను ఆదేశించారు. ఈ సమావేశంలో చిన్న శ్రీను కుమార్తె మజ్జి సిరి సహస్ర (సిరమ్మ) పాల్గొని ప్రసంగించారు. పార్టీ పటిష్టతకు యువత మరియు కార్యకర్తల పాత్ర ఎంత కీలకమో ఆమె వివరించారు. కమిటీల ఏర్పాటు ద్వారా పార్టీ కేడర్‌లో కొత్త ఉత్సాహం వస్తుందని,అందరూ సమిష్టిగా పనిచేసి పార్టీని విజయపథంలో నడిపించాలని ఆమె ఆకాంక్షించారు.

# ముగ్గుల పోటీలు తెలుగింటి సాంప్రదాయాలకు ప్రతీకలు

**విజయనగరం, (రాజధాని వార్తలు):** సంక్రాంతి పండుగ నేపథ్యంలో ఏర్పాటు చేసే ముగ్గులు పోటీలు తెలుగింటి సాంప్రదాయాలకు ప్రతీకలు అని తెలుగువారి సంస్కృతికి అద్దం పడతాయని తెలుగు భాషా పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సముద్రాల గురు ప్రసాద్ పేర్కొన్నారు. కేఎల్ పురంలో గీతాంజలి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థుల మాతృమూర్తులకు పాఠశాల యాజమాన్యం ఏర్పాటు చేసిన పోటీల విజేతలకు బహుమతి ప్రదానోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సంక్రాంతి అంటేనే ముగ్గుల పండుగ అని, మగువల మనసు దోచే ముగ్గులు, పోటీల సమయంలో మరింత స్ఫూర్తిని నింపుతాయి అని అన్నారు. ఈ పోటీలకు ప్రముఖ న్యాయవాది దాసరి పద్మ, జ్యోతిష్యవేత్త గొర్తి మహాలక్ష్మి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ముగ్గుల పోటీలో విజేతలుగా అద్దంకి సత్య లావణ్య, టి.శాంతి, తగరంపూడి తేజశ్రీ



మొదటి మూడు స్థానాలను గెలుచుకోగా జి అనిత, కే ధనలక్ష్మి, ఇప్పిలి సుజాత మూడు కన్సోలేషన్ బహుమతులను కైవసం చేసుకున్నారు. విజేతలకు పాఠశాల డైరెక్టర్ గంపా రాజేష్, ప్రిన్సిపల్ మల్లికలతో కలిసి గురు ప్రసాద్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ఉపాధ్యాయులు సిహెచ్ వి ఎస్ రాజు వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

# క్రీడలతోనే మానసిక ఉల్లాసం : మజ్జి సిరి సహస్ర




**విజయనగరం, (రాజధాని వార్తలు):** విజయనగరంలోని రాజీవ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహిస్తున్న ఉత్తరాంధ్ర ఫుట్ బాల్ టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. డాక్టర్ చిట్టి వైష్ణవ ట్రస్ట్ ఆధ్వర్యంలో, డాక్టర్ చిట్టి రమణరావు ప్రోత్సాహంతో మాజీ క్రీడాకారుడు బుర్లి రామారావు స్మారకార్థం నిర్వహించిన ఈ పోటీల ఫైనల్ మ్యాచ్‌కు ముఖ్య అతిథిగా (చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు మజ్జి సిరి సహస్ర (సిరమ్మ) హాజరయ్యారు. ఈ సందర్భంగా సిరమ్మ మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి ఎంతో తోడ్పడతాయని పేర్కొన్నారు. ముఖ్యంగా ఫుట్ బాల్ క్రీడ వల్ల దేహదారుఢ్యం పెరుగుతుందని, అంతర్జాతీయ స్థాయిలో ఈ ఆటకు భారతదేశానికి మంచి గుర్తింపు ఉందన్నారు. భవిష్యత్తులో మరింత మంది ప్రతిభావంతులైన క్రీడాకారులు పుట్టుకురావాలని, ఫుట్ బాల్ క్రీడను ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆమె పిలుపునిచ్చారు. ఫైనల్ మ్యాచ్‌లో విన్నర్‌గా ఎస్..ఎం.ఎ ల్, రన్నర్‌గా శబరి టీమ్‌లకు సిరమ్మ బహుమతులు అందజేశారు. క్రీడాకారులు ప్రదర్శించిన నైపుణ్యాన్ని ఆమె ప్రత్యేకంగా అభినందించారు.

# సంస్థల బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి : ఏ.పీ.డి కె.సావిత్రి

**గజపతినగరం, (రాజధాని వార్తలు):** సంస్థల బలోపేతమే లక్ష్యంగా సంఘాల సభ్యులు పనిచేయాలని ఏపిడి కే.సావిత్రి అన్నారు. స్థానిక మండల సమైక్య కార్యాలయంలో గురువారం షెడ్యూల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చిన్న సంఘాలు, గ్రామ సంఘాలు కలిసి మండల సమాఖ్య ను బలోపేతం చేయాలన్నారు. క్రమము తప్పని పొదుపులు,క్రమం తప్పని తిరిగి చెల్లింపులు సంఘాల బలోపేతానికి తోడ్పడుతాయిన్నారు. అప్పుగా తీసుకున్న ప్రతీ రూపాయి జీవనోపాదుల కార్యక్రమాలు ద్వారా సభ్యురాలు యొక్క ఆదాయాలు పెరగాలన్నారు. తద్వారా ప్రతీ సభ్యురాలు ఒక పారిశ్రామికవేత్తగా తయారు కావాలన్నారు. ఈ విధానం వల్ల కుటుంబం,గ్రామం కూడా అభివృద్ధి చెందుతాయిన్నారు. డిపిఎం లక్ష్మి నాయుడు మాట్లాడుతూ, డిజిటల్ ఎంసిపి ద్వారా సభ్యుల అవసరాలు నిమిత్తం




కావలసిన పెట్టుబడి సమకూర్చి, ఆర్థికాభివృద్ధికి ఒకరికి ఒకరు తోడ్పడాలన్నారు. ఈ సమావేశం లో ఏపీఎం పి.నారాయణరావు, ఏపీఎం(ఐబి) విశ్వేశ్వర రావు, సీసీలు, సిసిఎల్సీలు, గ్రామసంఘం అధ్యక్షులు, వివోఏలు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని స్థానిక బార్ అసోసియేషన్ న్యాయవాదులు సాయి శేఖర్, సీరవాసు అన్నారు. బుధవారం స్థానిక శ్రీకృష్ణ డిగ్రీ కళాశాలలో మండల లీగల్ సెల్ కమిటీ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తుపదార్థాలకు బానిస కావద్దని సూచించారు. విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని, అనవసరమైన వివాదాల్లో విద్యార్థులు చిక్కుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి ఆదాయాన్ని పెంచాలి : జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి





**విజయనగరం, (రాజధాని వార్తలు):** వివిధ శాఖల ద్వారా ప్రభుత్వానికి సమకూరుతున్న ఆదాయాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి ఆదేశించారు. రిజిస్ట్రేషన్, గనులు భూగర్భ ఖనిజశాఖ, ఎక్సైజ్ తదితర ఆదాయ సముపార్జన శాఖల అధికారులతో తమ ఛాంబర్‌లో బుధవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా ఈ ఏడాది రూ.345 కోట్ల ఆదాయం లక్ష్యం కాగా, డిసెంబరు నాటికి రూ.240 కోట్లు ఆదాయం వచ్చిందని చెప్పారు. వాస్తవానికి డిసెంబరు నాటికి రూ.250 కోట్లు రావాల్సి ఉందన్నారు. రిజిస్ట్రేషన్లు, తద్వారా ఆదాయం తగ్గడానికి కారణాలను ఆరా తీశారు. దీనిపై జిల్లా రిజిస్ట్రార్, ఆదాయ సముపార్జనశాఖల నోడల్ అధికారి టి.ఉపేంద్రరావు మాట్లాడుతూ, కొత్తవలస, తెర్లాం, బొబ్బిలి సబ్ రిజిస్ట్రార్ల పరిధిలో అమ్మకాలు తగ్గాయని చెప్పారు. సంక్రాంతి పండుగ తరువాత రిజిస్ట్రేషన్లు పెరుగుతాయని చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరం చివరినాటికి లక్ష్యం కంటే అదనంగా ఆదాయాన్ని సమకూరుస్తామని చెప్పారు. గనుల శాఖ ఆదాయంపై కలెక్టర్ సమీక్షిస్తూ, ఈ ఏడాది అన్ని రకాలుగా కలిపి రూ.124 కోట్ల ఆదాయం లక్ష్యం కాగా, ఇప్పటివరకు సుమారు రూ.61 కోట్లు మాత్రమే సమకూరిందని, ఇది 50శాతం కంటే తక్కువేనని అన్నారు. దీనికి కారణాలను ఆరా తీశారు. కొన్ని గనులు లీజు గడువు ముగియడం వల్ల ఆదాయం తగ్గిందని, ఆ శాఖ డిప్యుటీ డైరెక్టర్ సూర్యచంద్రరావు వివరించారు. త్వరలో లీజులను పునరుద్దరించడం జరుగుతుందని ఆదాయం పెరుగుతుందని చెప్పారు. ఎక్సైజ్ శాఖ ద్వారా ఈ ఏడాది రూ.1,373 కోట్లు ఆదాయం లక్ష్యం కాగా, డిసెంబరు నాటికి రూ.1,115 కోట్లు వచ్చిందని జిల్లా ప్రొబేషన్, ఎక్సైజ్ సూపరింటిండెంట్ ఎఎస్ దొర తెలిపారు. జిల్లాలో 169 మద్యం షాపులు, 27 బార్లు ఉన్నాయని, ఐదు బార్లకు టెండర్లు రాలేదని వివరించారు. జిల్లాలో నెలకు సుమారు లక్షా, 30 వేల మద్యం కేసులు, 55వేల బీర్ కేసులు అమ్ముడవుతున్నాయని తెలిపారు. నాటుసారాను అరికట్టాలని, బెల్టుషాపులను నిర్మూలించాలని ఎక్సైజ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.



# విద్యార్థులకు దుస్తులు వితరణ

**గజపతినగరం, (రాజధాని వార్తలు):** మరుపల్లి ప్రాథమిక పాఠశాలలో (గొల్ల స్ట్రీట్) చదువుకుంటున్న నిరుపేద విద్యార్థులకు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విసినిగిరి బంగారాజు బుధవారం నూతన దుస్తులు వితరణ చేశారు. తన సొంత డబ్బులతో కొనుగోలు చేసిన దుస్తులను బుధవారం మండల విద్యాశాఖ అధికారులు ఎస్. విమలమ్మ, బి.సాయి చక్రధర్‌ల చేతుల మీదుగా పాఠశాలలో అందజేశారు. బంగారురాజు మాస్టారు మంచి మనసును ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు అభినందించారు.

# పోస్ట్ ఆఫీస్ సుకన్య సమృద్ధి యోజనపై విస్తృత ప్రచారం

## - గజపతినగరం సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ బొద్దల ఉపేంద్ర





**గజపతినగరం, (రాజధాని వార్తలు):** పోస్ట్ ఆఫీస్ సుకన్య సమృద్ధి యోజనపై సబ్ డివిజన్ పోస్టల్ సిబ్బంది విస్తృత ప్రచారం చేస్తున్నట్లు గజపతినగరం సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ బొద్దల ఉపేంద్ర తెలియజేశారు. బొండపల్లి మండలంలోని రాచకిమ్మాం గ్రామంలో బి.ఓ గ్రామంలో గల ప్రాథమిక పాఠశాల అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి సుకన్య సమృద్ధి యోజనపై సిబ్బందికి అవగాహన కల్పించారు. 10 సంవత్సరాలలోపు వయసుగల ఆడపిల్లలకు పోస్ట్ ఆఫీస్‌లో ఖాతాలను తెరవాలని సూచించారు. అదేవిధంగా మెంటాడ మండలంలోని గొర్ల తమ్మి రాజుపేట గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలోనూ పోస్టర్ సిబ్బంది సుకన్య సమృద్ధి యోజన పథకంపై అవగాహన కల్పించారు. గజపతినగరం సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ ఉపేంద్ర మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ సర్కిల్ ఆఫీసు వారి ఆదేశానుసారం సుకన్య సమృద్ధి యోజన పథకం ఈ నెల ఒకటవ తేదీన ప్రారంభమై 10వ తేదీ వరకు కొనసాగుతుందని తెలియజేశారు. పోస్ట్ ఆఫీసు సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని గ్రామ స్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ బి.ఉపేంద్ర సిబ్బందికి సూచనలు చేశారు. ఈ పథకం కాల పరిమితి 21 సంవత్సరాలు అని, మొదటి 15 సంవత్సరాలు ప్రతి సంవత్సరం ప్రీమియం కట్టాలని, చివరి ఆరు సంవత్సరములు నగదు మొత్తం కట్టకుండా పోస్ట్ ఆఫీస్ లోనే నగదు ఉంచాలని ఆయన తెలియజేశారు. ఈ పథకంపై వార్షిక వడ్డీ 8.2% అని ఆయన తెలియజేశారు. అదేవిధంగా ఆడపిల్లలకు పెళ్లి జరిగే సందర్భంలో పెళ్లి కార్డును చూపించి కాలపరిమితి ముగియకపోయినా అంతవరకు తమ ఖాతాలో ఉన్న మొత్తాన్ని పొందవచ్చునని పోస్టల్ ఇన్స్పెక్టర్ ఉపేంద్ర చెప్పారు. ఈ పథకంలో ప్రతి సంవత్సరం కనిష్ఠంగా వెయ్యి రూపాయలు నుంచి గరిష్ఠంగా 1,50,000/- వరకు ప్రీమియంగా కట్టవచ్చునని ఆయన తెలియజేశారు. ఆడపిల్లల ఉజ్వలమైన భవిష్యత్తుకు ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని ఉపేంద్ర అన్నారు. సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని గ్రామస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేస్తున్న పోస్టల్ సిబ్బందిని పోస్టల్ ఇన్స్పెక్టర్ ఉపేంద్ర అభినందించారు.

# రామయ్య మృతికి సంతాపం

**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** తొట్టంబేడు మండలంలోని రౌతు సూరమాల గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు రామయ్య మృతదేహానికి ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి పున్నం వాసుదేవ నాయుడు, తొట్టంబేడు మండల అధ్యక్షులు కోగిల సుబ్రహ్మణ్యంలు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చింతరాజేంద్ర, మురళి, డి.నాగరాజు, ఎం.నాగరాజు, మణి, గోపి తదితరులు పాల్గొన్నారు.



## RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎక్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్స్పోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# నార్త్ జోన్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించండి

**- ప్రధాన రహదారులలోని నిర్మిస్తున్న భవనాలు ప్లాన్లకు విరుద్ధంగా ఉన్నప్పటికీ బిల్డర్లుకు సహకరిస్తున్నారని కమిషనర్ దృష్టికి తీసుకు వచ్చారు : నార్త్ జోన్ సమీక్ష సమావేశంలో జీవీఎంసీ కమిషనర్**

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** నార్త్ జోన్ అభివృ ద్ధిపై ప్రత్యేక దృష్టి చారించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ అధికారులను ఆదేశించారు. ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో నార్త్ జోన్ సమస్యలపై ఉత్తర నియోజ కవర్గం శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజు, డిప్యూటీ మేయర్ కట్టమూరి సతీష్, నార్త్ జోన్ కార్పొరేటర్లు, జీవీఎంసీ ఉ న్నతాధికారులతో పాటు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సచివాలయం కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భం గా జివిఎంసి కమిషనర్‌కు ఉత్తర నియో జకవర్గం శాసనసభ్యులు, నార్త్ జోన్‌కు సంబంధించిన కార్పొరే టర్లు యొక్క సమస్యలను తెలపాలని కోరారు. ముందుగా ఉత్తర నియోజకవర్గం శాసన సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జనవరి 1 నుండి నియోజకవర్గాల వారీగా పది జోనులుగా పునర్వ్యవ స్థీకరించి వాటి అభివృద్ధి కొరకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టడంతో పాటు ప్రజా ప్రతినిధులు, కార్పొరేటర్లతో జోనల్ వారీగా సమీక్ష నిర్వహించే నూతన వరవడికి జివిఎంసి కమిషనర్ శ్రీకారం చుట్టడం అభినందనీయమని తెలిపారు. జివి ఎంసి పరిధిలో 2025-26 ఆర్థిక సంవత్సరంలో అన్ని నియో జకవర్గాల కంటే ఉత్తర నియోజకవర్గం పరిధిలోని అన్ని వార్డులలో అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించిన నిధులు చాలా తక్కువగా ఉ న్నాయని ఆయన పేర్కొన్నారు. నార్త్ నియోజక వర్గంలో ఉన్న కార్పొరేటర్లు అందరూ రాజకీయాలతో సంబంధం లేకుండా అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తారని శాసనసభ్యులు తెలి పారు. టిడ్కో గృహాల కొరకు చాలామంది డబ్బులు కట్టారని వారికి ఇల్లు కేటాయించినప్పటికీ ఇల్లులు పూర్తి అవ్వకపోవడంతో వారు లోన్స్ తీసుకుని ఇ.ఎం.ఐ.లు కడుతున్నారని, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని శాసనసభ్యులు కమిషనర్‌కు సూచించారు.





ఇంతవరకు చేపట్టిన అభివృద్ధి పనులు చాలా పెండింగులో ఉ న్నాయని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. అలాగే వార్డు సమస్యలను ఆయా వార్డు కార్పొరేటర్లు లేవనెత్తిన పలు సమస్యలను కార్పొరేటర్లుతో పాటు కమిషనర్ దృష్టికి శాసనసభ్యులు తీసుకొచ్చారు. కొండవాలు ప్రాంతాలతో పాటు ఇతర ప్రాంతాలలోని వీధిలైట్లు ఉన్నప్పటికీ అవి పూర్తి స్థాయిలో వెలగడం లేదని, కొన్నిచోట్ల 20 వోల్టేజ్ బల్బులు ఉన్నందున రోడ్లపై వాటి కాంతి సరిగా పడకపోవడంపై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వాటి స్థానంలో 70 వోల్టేజ్ బల్బులు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే కొన్నిచోట్ల చెట్లు వేపుగా పెరగడం వలన అక్కడ కాంతి రోడ్లపై పడకపోవడం వలన ఆ ప్రాంతాలు చీకటిగా ఉంటున్నాయని, చాలా చోట్ల ఇనుప స్తం భాలు ఉ న్నందున అవి కొన్ని సందర్భాలలో షాక్ కొడుతు న్నాయని, వాటిని మార్పు చేయవలసిన అవసరం ఉందన్నారు. కొన్ని వార్డుల పరిధిలో తాగునీటి పైపుల కొరకు రోడ్లను తవ్వి అవి పూడ్చక పోవడంతో ఆ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడడమే కాకుండా ట్రాఫిక్ కు చాలా అంతరాయం ఏర్పడుతుందని వాటిని వెంటనే పూర్తి చేయాలని, ప్రజలకు అందించే తాగునీరు సరఫ రాలో సమయపాలన లేనందున ప్రజలు చాలా ఇబ్బంది పడు తున్నారని, ఆ సమస్యలను పరిష్కరించాలన్నారు. 49 వార్డు పరిధిలో ఎఎస్ఆర్ నగర్ గుండా ప్రవహిస్తున్న పెద్ద గెడ్డ ఆక్రమ ణలకు గురైనందున ఆ గెడ్డకు ఇరువైపులా రక్షణ గోడ నిర్మించా లని అలాగే వార్డులో కళ్యాణ మండపాలు నిర్మించాలని, ఖాళీ స్థలాలు ఆక్రమణకు గురవుతున్నాయని వాటికి రక్షణ కలిపిం చాలని పలువురు కార్పొరేటర్లు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. వివేకానంద కళ్యాణ మండపం పనులు ఆగిపోయాయని, అలాగే స్వర్ణ భారతి స్టేడియం పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. 53వ వార్డులో 6 కోట్ల రూపాయలు విలువైన ప్రభుత్వ భూమి తప్పుడు దస్తావేజులను సృష్టించి ఆక్రమించారని దానిపై సర్వే జరిపి మా భూమిని స్వాధీనం పరుచుకొని అందులో సామాజిక భవనం నిర్మించాలని కార్పొరేటర్లు పేర్కొన్నారు. అనంతరం జివి ఎంసి కమిషనర్ మాట్లాడుతూ విశాఖ నగర అభివృద్ధి దిశగా, జీవీఎంసీ చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, రోడ్ల అభి వృద్ధి, ప్రణాళికయుతమైన ప్రతిపాదనలు, విశాఖలో జరుగబోయే ప్రత్యేక ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలకు జీవీఎంసీ యంత్రాంగం సిద్ధంగా ఉండేలా అలాగే జీవీఎంసీలో అన్ని విభాగాల అధికా రులు, ఉద్యోగులు సంయుక్త కార్యాచరణతో విధులు నిర్వహిం చేలా, ప్రజా ప్రతినిధుల సూచనల మేరకు సంబంధిత పనులను త్వరితగతిన కార్యాచరణ చేపట్టేందుకు గాను విశాఖ నగరంలో గల పది జోన్లలో జోనల్ కాన్ఫరెన్స్‌లు ప్రజా ప్రతినిధుల భాగస్వా మ్యంతో నిర్వహించడం ప్రారంభించామన్నారు. అలాగే నార్త్ జోన్ జోనల్ కార్యాలయం రెండవ అంతస్తు నిర్మిస్తున్నామని, శాసనసభ్యులు సూచలన మేరకు సమావేశాల నిర్వహణ కొరకు మూడో అంతస్తు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని, అలాగే నార్త్ జోన్ కార్యాలయానికి సంబంధించి అన్ని వార్డు కార్పొరేటర్ల పేర్లతో బోర్డును తయారుచేసి కార్యాలయంలో శాశ్వ తంగా ఉండే విధంగా శిలాఫలకం పెడతామని కమిషనర్ శాసన సభ్యులకు తెలిపారు.

ఈ సమీక్షలో వైఎస్ఆర్సిపి ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, బి.జె.పి. ఫ్లోర్ లీడర్ గంకల కవిత, అల్లు శంకరరావు, వావిలాపల్లి ప్రసాద్, పెద్దిశెట్టి ఉషశ్రీ, కంపా హనోక్, ముక్కా శ్రావణి, సారిపల్లి గోవింద, కె.అనిల్ కుమార్ రాజు, ఆళ్ళ లీలావతి, రెయ్యి వెంకటరమణ, జీవీఎంసీ అదనపు కమిషనర్లు సత్యవేణి, డి.వి.రమణమూర్తి, ఎస్.ఎస్.వర్మ, ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఎ.ప్రభాకర్, ప్రధాన ఇంజనీరు సత్యనారాయణ రాజు, డి.సి.ఆర్. ఎస్.శ్రీనివాసరావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి.నరేష్ కుమార్, జోనల్ కమిషనర్ బి.రాము, ఇంచార్జ్ డి.డి.హెచ్. వాసుకి, పి.డి. యుసిడి సరోజిని, పర్యవేక్షక ఇంజనీర్లు సంపత్ కుమార్, ఏడుకొండలు, పల్లం రాజు, ఎసిపి తిరుపతిరావు, ఎపిడి పుణ్యవతి, సిటీ వెటర్నరీ ఆఫీసర్, కార్యనిర్వాహక ఇంజనీర్లు, టిడ్కో హౌసింగ్ కార్యని ర్వాహక ఇంజనీర్, ఇతర జివిఎంసి అధికారులు, వార్డు నాయకులు చల్లా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సేవలతో సూరిబాబు రాజు పుట్టినరోజు వేడుకలు



**పెద్దాపురం, (రాజధాని వార్తలు)::** పెద్దాపురం మాజీ మున్సిపల్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి రాజ సూరిబాబు రాజు పుట్టినరోజు వేడుకలు పలు సేవా కార్యక్ర మాలు నడుమ ఘనంగా జరిగాయి. సూరిబాబు రాజు జన్మదిన వేడుకల్లో భాగంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు స్వచ్ఛందంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. పెద్దాపురం పట్టణంలోని మన ఇల్లు వృద్ధాశ్రమంలో కురందాస్ గణేష్ ఆధ్వ ర్యంలో అల్పాహారం పంపిణీ, మార్ని చిన్న, బాదంపూడి సత్తిబా బుల ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్‌లో పేదలకు అల్పాహారం అందజేసారు. అలాగే పాత పెద్దాపురంలో గొర్రెపాటి చందు ఆధ్వర్యంలో సుమారు 50 మంది పేదలకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేసారు.

అనంతరం తూతిక రాజు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్ చేతుల మీదుగా రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేసారు. అలాగే మార్ని చిన్న ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం, అనంతరం అన్నా క్యాంటీన్‌లో పేదలకు భోజనం అందజేసారు. ఇంకా మెయిన్ రోడ్‌లోని వినాయక ఆలయం వద్ద, శ్రీ మట్టే శ్రీనివాస్, మహారాణి సత్రం చైర్మన్ ఆధ్వర్యంలో పులిహోర, దుప్పట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో పెద్దాపురం నియోజకవర్గ నాయకులు రంధి సత్యనారా యణ, తూతిక రాజు, నూనె రామారావు, మార్ని చిన్న, చందు, అరిఫ్ అలీ, యాళ్ళ వీరబాబు, అనివిలా శాస్త్రి, కోరుపూరి రాజు, పెదకాపు, తాళబత్తుల సాయి, నాని, కొల్లి దుర్గాప్రసాద్, భార్గవ్, ఉల్లి సత్తిబాబు, వంగళపూడి సతీష్, బేధంపూడి సత్తిబాబు, పప్పల దుర్గారావు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan